నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
శనివారం | ఫిబ్రవరి 03, 2024 | www.navatelangana.com

జపాన్ దేశంలో ఉద్యోగ అవకాశాలు

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

తెలంగాణ ప్రభుత్వం, కార్మిక, ఉపాధి, శిక్షణ కర్మాగారాల శాఖ కింద రిజిస్టర్డ్ రిక్రూట్మెంట్ ఏజెన్సీ టామ్ కం (తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్పవర్ కంపెనీ లిమిటెడ్) జపాన్ దేశంలో హాస్పిటాలిటీ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎన్. పద్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తప్పనిసరిగా హెరిటల్ మేనేజ్మెంట్ లో డిప్లొమా లేదా డిగ్రీ కలిగి ఉండాలి లేదా హోటల్ పరిశ్రమలో ఎఫ్బి కిచెన్‌లో అనుభవం కలిగి ఉండి 22 నుండి 27 ఏండ్ల మధ్య వయస్సు ఉండాలని పేర్కొన్నారు. జీతం లక్ష నుండి 1.5 లక్షల వరకు ఉంటుందని తెలిపారు.అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ఈ నెల 5న ఉదయం 10గంటలకు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ అఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్మెంట్, హైదరాబాద్ లో నిర్వహించనున్నట్టు తెలిపారు. ఎంపిక చేయబడిన అభ్యర్థులకు జపనీస్ భాషపై రెసిడెన్సియల్ శిక్షణ జపాన్‌లో పని చేయడానికి అవసరమైన అదనపు వృత్తిపరమైన నైపుణ్యాలు అందించబడతాయని పేర్కొన్నారు.

టైం పాఠశాలలో అగ్నిప్రమాదలపై అవగాహన

నవతెలంగాణ -హాలియా



స్థానిక టైం పాఠశాలలో శుక్రవారం అగ్నిప్రమాదలను ఎలా నివారించవచ్చు అనే అంశం పై ఫైర్ స్టేషన్ సిబ్బంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. వచ్చే వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని అగ్నిప్రమాదలకు గురికాకుండా అగ్నిని ఎలా ఆపాలో ప్రయోగాల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మందా నరేందర్ రెడ్డి ప్రిన్సిపాల్ కత్తి కోటి రెడ్డి ,ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

మెడికల్ దుకాణాల్లో జనరిక్ దందా

- డిస్కౌంట్ లేకుండానే మందుల విక్రయాలు
- రోగులను నిండా ముంచుతున్న యాజమాన్యం
- పట్టించుకోని సంబంధిత అధికారులు





ఉమ్మడి నల్గొండ జిల్లాలో మెడికల్ మాఫియా రెచ్చిపోతుంది. నిబంధనల ప్రకారం ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తూ రోగులను మోసం చేస్తున్నారు. ఎమ్మార్పీ రేట్ల కంటే 20 శాతం అమ్మాల్సిన జనరిక్ మందులను మెడికల్ షాపులో ఎమ్మార్పీ రేట్లకు అమ్ముతూ జనాలను మోసం చేస్తూ మెడికల్ షాపు యజమాన్యాలు జేబులు నింపుకుంటున్నాయి. తక్కువ ధరలకు అమ్మాల్సిన మందులను అధిక ధరలకు విక్రయిస్తున్నా సంబంధిత అధికారులు మెడికల్ వ్యాపారులను మందలించే దిక్కు లేకుండా పోయింది.

నవతెలంగాణ- నల్లగొండ టౌన్

కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన రవీంద్ర చారి ఇటీవల గురువారం పట్టణంలోని ప్రకాశం బజార్ లో బడా సదురు మెడికల్ షాప్‌కు మందులు కొనుగోలు చేయడానికి వెళ్లారు. అక్కడ మెడికల్ షాప్ సిబ్బందికి మందులు ఇవ్వమని చిట్టి అందజేశాడు. సదరు మెడికల్ సిబ్బంది మందులు ఇచ్చి రూ 1417బిల్లు అయింది .ఈ అమౌంట్ కు 12శాతం డిస్కౌంట్ ఇవ్వగా 170 రూపాయలు పోను రూ 1247 చెల్లించాలని తెలిపారు. ఆ వ్యక్తి యజమాన్యాన్ని ఇంత కావటం ఏందని ప్రశ్నించి బిల్లు తీసుకొని చూడగా Glimp-m2 tdకు ఎమ్మార్పీ చొప్పున 175.20 రెండు సీట్లకు రూ 350.40 బిల్ చేశారు .అమౌంట్ కు 12శాతం డిస్కౌంట్ రూ .170 పోను రూ 1247 అయిందని తెలిపారు. దీంతో అవక్కైన ఆ వ్యక్తి ఈ మెడిసిన్ జనరిక్ కొన్ని షాపులలో 50 రూపాయలకే సీటు ఇస్తున్నారని మీ షాపులో ఇంత రేటు ఏంటని గొడవకు దిగారు. వెంటనే దిగి వచ్చిన యజమాన్యం కేవలం 100 రూపాయలకు రెండు సీట్లు ఇచ్చి పంపించేశారు.అంటే 20 గోలీల మీద 250 రూపాయలు ఎమ్మార్పీ రేట్ ప్రకారం లాభం అంటే సుమారు మనకు జనరిక్ మందుల రేట్ల ప్రకారం 50 రూపాయలు ఇచ్చిన సుమారు వాళ్లకు 10 నుండి 20 రూపాయల లాభం ఉంటుంది. అంటే ఏ రకంగా మన బలహీనతలు ఆసరా చూసుకొని మనని మనకు తెలియకుండా మెడికల్ షాపులు వాళ్ళు దోచుకుంటున్నారు అర్థం చేసుకోవాలి . ఇది కేవలం నల్గొండ పట్టణంలోనే కాదు.. ఉమ్మడి జిల్లా అంతట కొనసాగుతుంది.

నిబంధనలు గాలికి వదిలేసి....

ప్రతి జనరిక్ మందులకు దాదాపు 80శాతం వరకు డిస్కౌంట్ ఇస్తూ విక్రయాలు జరపాలి. గ్లింప్-ఎం2 జనరిక్ టాబ్లెట్ దీనిపై ఎంఆర్పీ రేటు రూ.175 ఉన్నప్పటికీ డిస్కౌంట్ పేరుతో రూ. 40 నుంచి 50 రూపాయలకే విక్రయిం చాలి. కానీ ఆ నిబంధనలను గాలికి వదిలేసి మెడికల్ షాపు యజమాన్యం పూర్తి ఎంఆర్పీ ధరకే విక్రయాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మెడికల్ పై అవగాహన లేని వ్యక్తులు మందు గోలీలకు ఎంత ధర అంటే అంత కొనుగోలు చేసే పరిస్థితి ఉంది. దాన్ని అసరాగా చేసుకొని మెడికల్ షాప్ యజమానులు ఇష్టం వచ్చిన రీతిలో మందులు అమ్ముకుంటూ సామాన్యు లను మోసం చేస్తున్న విషయాలు కోకోల్లలుగా ఉన్నాయి.

మెడికల్ షాపులో దోపిడీని అరికట్టాలి-గడగోజు రవీంద్రాచారి..
డీవైఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు



ప్రైవేట్ మెడికల్ షాపులలో జనరిక్ మందులపై డిస్కౌంట్ ఇవ్వకుండా ఎంఆర్పీ రేట్ల ప్రకారం అమ్ముకుంటూ అధిక దోపిడీకి పాల్పడుతున్నారు. మార్కెట్లో అనేక రకాల జనరిక్ మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రైవేట్ మెడికల్ షాపులలో ఫార్మా కంపెనీతో సమానంగా జనరిక్ మందులను ఎంఆర్పీ రేట్లకే అమ్ముతున్నారు. సుమారు ఒక పది గోలీలపై 150 నుండి 200 రూపాయలు అధిక దోపిడీచేస్తున్నారు. ఇలాంటి వారిపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలి. ప్రతి నెల డ్రగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలి. ప్రతి మెడికల్ షాప్ లో జనరిక్ మందుల వివరాలు ఎంఆర్పీరేట్లు ఇస్తున్న డిస్కౌంట్లు ప్రజలకు అర్థమయ్యే రీతిలో బోర్డులను ఏర్పాటు చేయాలి.

చర్యలు తీసుకునే హక్కు మాకు లేదు...
సోమేష్ డ్రగ్స్ అధికారి నల్లగొండ

మెడికల్ షాపులలో జనరిక్ మందులను ఎంఆర్పీ ధరకు అమ్ముకుంటే మెడికల్ షాపు యజమాన్యంపై చర్యలు తీసుకునే హక్కు మాకు లేదు. మెడికల్ సెంటర్లలో ఏ మందులైనాఎంఆర్పీ ధర కంటే అధిక ధరలకు అమ్ముతున్నారని ఫిర్యాదు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకొని లైసెన్సులు రద్దు చేస్తాం.వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.

కొత్త తరహాలో మత్తుకు చిత్తు అవుతున్న యువత

- మత్తు కోసం స్పాస్మో ప్రాక్సివాన్ ప్లస్ ,అల్ట్రా కింగ్ టాబ్లెట్‌లు, ట్రామాడెక్స్ ఇంజెక్షన్‌లు
- విక్రయిస్తున్నమెడికల్ షాప్ యజమానితో సహా ఇద్దరు యువకుల అరెస్ట్
- వివరాలు వెల్లడించిన ఎస్పీ చందనా దీప్తి



నవతెలంగాణ -నల్లగొండటౌన్

కొత్త తరహాలో యువత మత్తుకు చిత్తు అవుతూ ఎలాంటి మెడికల్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు కోసం స్పాస్మో ప్రాక్సివాన్ ప్లస్,అల్ట్రా కింగ్రగ్ టాబ్లెట్‌లు, ట్రామాడెక్స్ ఇంజెక్షన్‌లు విక్రయిస్తున్నమెడికల్ షాప్ యజమానితో సహ ఇద్దరు యువకులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్పీ చందనా దీప్తి తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. సమాచారం మేరకు నల్లగొండ వన్ టౌన్ పోలీసులు, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది సంయుక్తంగా శుక్రవారం తెల్లవారుజామున, ఎలాంటి డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా స్పాస్మో ప్రాక్సివోన్ ప్లస్, అల్ట్రా కింగ్, ట్రామాడెక్స్ ఇంజెక్షన్లు కలిగివున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించారు. నల్లగొండ పట్టణానికి చెందిన జబీయుల్లా, ఎండీ సల్మాన్ లు ఈ మాత్రలను, ఇంజక్షన్‌లు అలవాటుగా మూడేండ్ల నుండి, మత్తు అనుభూతిని పొందడానికి రోజుకు కొన్ని ఎక్కువ మోతాదులో సేకరిస్తున్నారు. వీరు నల్గొండలోని శివాజీ నగర్‌లోని న్యూ హెల్త్ కేర్ ఫార్మసీకి చెందిన తౌడోజు నరేష్ ప్రొప్రైటర్, వద్ద ఎలాంటి డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా టాబ్లెట్‌లు, ఇంజెక్షన్‌లను తీసుకొని సేవిస్తున్నారు. ఎవ్వరికీ డౌట్ రాకుండా సిగరెట్ పెట్టెలో పెట్టి బయట వ్యక్తులకు ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారు. వీరి వద్దనుండి స్పాస్మో ప్రాక్సివోన్ ప్లస్ టాబ్లెట్స్..అల్ట్రా కింగ్ టాబ్లెట్స్, ట్రామాడెక్స్ ఇంజెక్షన్లు టాబ్లెట్స్ స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ 40 వేల రూపాయలు ఉంటుంది. ఈ సమావేశంలో డీఎస్పీ విట్టల్ రెడ్డి, వన్ టౌన్ సిఐ గంగాని సత్యనారాయణ, ఐడి పార్టీ సిబ్బంది రాజు, శ్రీకాంత్, షకీల్ పాల్గొన్నారు.

ఎలాంటి మెడికల్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు కలిగించే టాబ్లెట్స్, ఇంజెక్షన్‌లు విక్రయిస్తే కఠిన చర్యలు : ఎస్పీ

తెలంగాణ రాష్ట్ర ఆదేశాల మేరకు జిల్లాలో మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల వినియోగంపై ప్రత్యేక నిఘా ఉంచామని అక్రమ గంజాయి రవాణాను ,ఇతర మత్తుమందుల విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవ న్నారు. యువత మాదక ద్రవ్యాలు,ఇతర మత్తు పదార్థాల వినియోగానికి గురికావద్దని, వాటిని విక్రయించే లేదా వినియోగిస్తున్న వ్యక్తుల సమాచారం గురించి తెలిస్తే, సంబందిత పోలీసు స్టేషన్ గాని డయల్-100 ద్వారా తెలియజేయాలన్నారు. ఎలాంటి మెడికల్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మెడికల్ షాప్ యజమానులు మత్తు కలిగించే టాబ్లెట్స్, ఇంజెక్షన్‌లు విక్రయిస్తే కఠిన చర్యలతో పాటూ వారి యొక్క ఆస్తులను జప్తు చేస్తూ పీడీ యక్ట్ లు నమోదు చేస్తామని తెలిపారు.

సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేయాలి

- సీఎం రేవంత్ రెడ్డిని కోరిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

నాగార్జునసాగర్ ఎడమ కాలువకు విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కలిసి కోరారు. గురువారం రాత్రి హైదరాబాదులో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి నీటి విడుదలపై వినతిపత్రం అందజేశారు.ఎడమ కాలవ పరిధిలోని వరి పంటలు నీళ్ల లేకపోతున్నాయని తెలిపారు తీవ్ర వర్షాభావం కారణంగా భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయన్నారు. రాబోయే వేసవికాలంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంటుందని చెప్పారు. ఎడమ కాల్వకు నీటిని విడుదల చేసి చెరువులు కుంటల నుంచి భూగర్భ జలాలు పెంచి తాగునీటి సమస్య లేకుండా చూడాలని కోరారు స్పందించిన ముఖ్యమంత్రి అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఆయన వెంట భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఉన్నారు.

ఘనంగా గుత్తా జన్మదిన వేడుకలు





- రక్తదానం చేసిన కార్యకర్తలు

నవతెలంగాణ -నల్గొండ టౌన్

తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు శుక్రవారం నల్గొండ లోని తన క్యాంప్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నల్గొండ జిల్లా ప్రజా పరిషత్ చైర్మెన్ బండ నరేందర్ రెడ్డి పార్టీ రాష్ట్ర నాయకులు, గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మెన్ గుత్తా అమిత్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి, కేక్ కట్ చేసి అనంతరం కార్యాలయంలోనే ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్తదానం చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ రెగట్టే మల్లికార్జున్ రెడ్డి , మాజీ ఐసిడిఎస్ జిల్లా కో ఆర్డినేటర్ మాలే శరణ్యా రెడ్డి ,కనగల్ జెడ్పీటీసీ చిట్ల వెంకటేశం , ఎంపీపీ కరీం పాషా, రేణుక ఎల్లమ్మ దేవాలయం మాజీ చైర్మెన్ నర్సిరెడ్డి, నల్గొండ మున్సిపల్ కౌన్సిలర్లు అభిమన్యు శ్రీనివాస్ , యామ కవిత దయాకర్ , పీఏసీఎస్ చైర్మెన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు , మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ లు జమాల్ ఖాద్రీ ,కొండూరు సత్యనారాయణ ,మాజీ ఎంపీపీ రజిత వెంకట్ రెడ్డి , సింగం లక్ష్మీ, వివిధ మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో రాష్ట్ర శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే భారీ కేక్‌ను కట్ చేసి ప్రజాప్రతినిధులకు, పార్టీ శ్రేణులకు తినిపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర అగ్రోస్ మాజీ చైర్మెన్ తిప్పన విజయసింహ రెడ్డి, జిల్లా రైతు బంధు మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, డీసీఎంఎస్ చైర్మెన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, జెడ్పీ కో ఆప్షన్ మోసిన్ అలీ, ఏఎంసి మాజీ వైస్ చైర్మెన్ కుందూరు వీరకోటి రెడ్డి, ఎంపీపీ ధనావత్ బాలాజీ నాయక్, జెడ్పీటీసీ లలిత హాతిరాం నాయక్, బీఆర్ఎస్ మండలాల అధ్యక్షులు మట్టపల్లి సైదయ్య యాదవ్, పాలుట్ల బాబయ్య, ఎన్బిఆర్ ఫౌండేషన్ చైర్మెన్ నల్లమోతు సిద్ధార్థ, రైతు బంధు మండల అధ్యక్షులు గడగోజు ఏడుకొండలు, డైరెక్టర్ కట్టా మల్లేష్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధికార ప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, గౌరు శ్రీనివాస్, రామకోటి, కొండలు, వినోద్, లావూరి శ్రీనివాస్, లింగా, సాయన్న,ఏడుకొండలు,సైదు నాయక్, తిరంశెట్టి కోటేశ్వర రావు,స్వామీ,వెంకట రెడ్డి పాల్గొన్నారు.



బహిరంగ మార్కెట్‌లో పీడీఎస్ బియ్యం విక్రయిస్తే కఠిన చర్యలు

- అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు పంపిణీ చేసే బియ్యం బహిరంగ మార్కెట్ లో విక్రయించిన, ఎవరైనా కొన్నా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్(రెవెన్యూ) జె.శ్రీనివాస్ హెచ్చరించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో పౌర సరఫరాల శాఖ డి.టి.లు,గోదాం ఇంఛార్జి లు,చౌక ధర దుకాణాల డీలర్ల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి వివిధ అంశాలపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రేషన్ షాపు ముందు ప్రభుత్వ చౌక ధరల దుకాణం బోర్డ్ కలిగి ఉండాలన్నారు. ప్రతి రేషన్ షాపు డీలరు సమయ పాలన పాటించాలన్నారు. ప్రతి నెల 10 వ తేదీ లోగా బియ్యం రేషన్ షాపులకు చేరుకునేలా చూడాలని ఆదేశించారు.జిల్లాలో మొత్తం13,93,630 యూనిట్ లు ఈ కేవైసీ చేయవలసి ఉండగా ఇప్పటి వరకు 9,68,698 (69.51శాతం) ఈ కేవైసీ పూర్తి చేసినట్లు,ఇంకా 4,24,932. ఈ కేవైసీ చేయాల్సి ఉందని, ప్రతి డీలర్ ఈ కేవైసీ కి వేలిముద్రలు తీసుకోని ఈ నెలాఖరు లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశం లో జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు,పౌర సరఫరాల సంస్థ డీఎం.నాగేశ్వర రావు పాల్గొన్నారు.

జీవో నెంబర్ 81, 85, 98 అమలు చేయాలని వినతి

నవతెలంగాణ - నార్కట్‌పల్లి



గత ప్రభుత్వం వీఆర్ఏలను రెగ్యులరైజ్ చేస్తూ జీవో నెంబర్ 81, 85, 98 ఉత్తర్వులు జారీ చేసిందని, వాటిని అమలు చేయాలని కోరుతూ శుక్రవారం తహసిల్దార్ పద్మకు వినతిపత్రాన్ని అందజేశారు. 3797 మంది 61 ఏండ్లు నిండిన వీఆర్ఏల వారసులకు విద్యార్హతలను బట్టి ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వీఆర్ఏలు , సుధాకర్ మోష తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌లకు ఘనంగా సన్మానం



నవతెలంగాణ- నాంపల్లి

మండలంలోని కేతపల్లి సర్పంచ్ కోరె హేమలత యాదయ్య, ఉప సర్పంచ్ వడ్లకొండ మారమ్మ, వార్డు సభ్యులు పల్సా సత్య వతి, పల్లెటి ఆంజనేయులు, సిరిశాల మారమ్మ, పొగాకు రవి, పల్లేటి లక్ష్మమ్మ ఉగ్గపల్లి సుజాత, పెరికేటీ జగన్ లను శుక్రవారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీకి మొదటి సర్పంచిగా ఎన్నికైన తనకు గ్రామ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలుతెలిపారు.ఈ కార్యక్రమంలో బండ తిమ్మాపురం ఎంపీటీసీ అన్నెపాక సరిత కిరణ్, పంచాయతీ కార్యదర్శి ఉత్తమ్ కుమార్, వార్డు సభ్యులు పల్సా సత్య కర్నాటి వెంకయ్య, వడ్లకొండ రమేష్, వగిల్ల ఈదయ్య, వెంకటయ్య పేరికేటి గోవింద్, ప్రకాశంపాల్గొన్నారు .






చండూరు : మండలంలోని శిర్దేపల్లి గ్రామ సర్పంచ్ మారెడ్డి శ్రీదేవి నర్సిరెడ్డి, ఉప సర్పంచ్ పల్లె లింగయ్యను శుక్రవారంకాంగ్రెస్ మండల నాయకులు భారతరాజు మల్లేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మా రెడ్డి శ్రీదేవి నర్సిరెడ్డి మాట్లాడుతూ అందరి సహకారంతో అవకాశం ఉన్నంత వరకు అభివృద్ధి చేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పోల వెంకటరెడ్డి, బాతరాజు శంకర్, గిరి,బాతరాజు సైదులు, భారతరాజు శంకర్, గంట రవి, గంట మల్లయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడరూరల్ : మండలంలోని జంకు తండా సర్పంచ్ రవీందర్‌ను శుక్రవారం రైతు సమితి మాజీ జిల్లా అధ్యక్షులు చింతి రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ రవీందర్ గ్రామాభివృద్ధికి పాటుపడ్డారని, టిఆర్ఎస్ అధికారంలో ప్రజలకు మర్చిపోలేని సేవలు అందించారని తెలిపారు. సర్పంచ్ రవీందర్ మాట్లాడుతూ ఐదేండ్లు ప్రజాక్షేత్రంలో ఉంటూ గ్రామ అభివృద్ధికి పాటుపడడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అధికారులు, ప్రజలు సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులను శాలువలతో సన్మానించారు. రైతు సమితి మండలం మాజీ డైరెక్టర్ ఏడుకొండలు, ఉప సర్పంచ్ విజయ పాల్గొన్నారు.

దామరచర్ల : మండలం లోని పార్శు నాయక్ గ్రామసర్పంచ్ ఆదావత్ అనంద్ నాయక్ , వార్డు సభ్యులను శుక్రవారంఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జగదీష్ , సిబ్బంది, గ్రామస్థాయి విద్యాశాఖ టీచర్స్, ఏ ఎన్ ఎం లు, ఆశా , అంగన్వాడీ కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థుల తల్లిదండ్రులకు నగదు అందజేత

నవతెలంగాణ -కొండమల్లేపల్లి



2002, 2003 విద్యా సంవత్సరంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి బాసర ట్రిబుల్ ఐటీ లో ప్రవేశం పొందిన విద్యార్థులు మునగాల శృతి, గిరి ప్రణతి, రావుల అనిల్ లకు పాఠశాల సీనియర్ గణిత ఉపాధ్యాయుడు శ్రీపతిరావు కుమార్తె శ్రీ చందన, కుమారుడు శ్రీ చరణ్లు ప్రకటించినటువంటి ఒక్కొక్కరికి 2000 నగదును విద్యార్థుల తల్లిదండ్రులు గిరి రఘు , రావుల అంజయ్య పద్మ మునగాల రామాచారి కావ్య లకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ శ్రీనివాసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీపతిరావు, శ్రీనివాసులు, అక్కిరెడ్డి ,చంద్రయ్య ,దయాకర్ ,జగదీష్, నాగరాజు, కోర్ర లోక్యా నాయక్, అశోక్ రెడ్డి, లక్ష్మయ్య, జనార్ధన్ రెడ్డి, నరసింహారావు, మంజుల, నీరజ ,లక్ష్మి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయురాలికి సన్మానం

నవతెలంగాణ- చిట్యాలటౌన్



మండలంలోని ఉరుమడ్ల జెడ్పీహెచ్ఎస్ నుండి ఇటీవల బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయురాలు దేవపాలను శుక్రవారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.స్వామి, ఉపాధ్యాయులు లతీఫ్, నాగయ్య నజీరున్నిసా,మహేశ్వరి, కృష్ణ ,శ్రీనివాసు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి ఉపాధ్యాయులు యాదయ్య, వల్లాల రామ్మూర్తి, జానీ బాబా పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేసిన జెడ్పీటీసీ

నవతెలంగాణ - నాంపల్లి

మండలంలోని రాందాస్ తండా మొదటి సర్పంచ్ మెగావత్ పంత్యా నాయక్ భార్య మెగావత్ సాజని శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందారు. జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అంత్యక్రియల నిమిత్తం రూ.15 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మెన్ నక్క చంద్రశేఖర్, గెలవాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

4న నల్లగొండలో సాహిత్య సదస్సు

నవతెలంగాణ- నల్లగొండ టౌన్

కవి, రచయిత సాగర్ల సత్తయ్య కాకతీయ విశ్వవిద్యాలయం నుండి పరిశోధన చేసి డాక్టరేట్ పొందిన సందర్భంగా నల్లగొండ పట్టణంలోని టీఎన్జీవో భవన్‌లో ఈ నెల 4 సాయంత్రం 5 గంటలకు సదస్సు నిర్వహిస్తున్నట్లు సృజన సాహితి అధ్యక్షులు పెరుమాళ్ల ఆనంద్, ఉనికి సామాజిక సాంస్కృతిక వేదిక అధ్యక్షులు బండారు శంకర్ శుక్రవారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. దొరవేటి సమగ్ర సాహిత్యం - ఒక అధ్యయనం అనే అంశంపై డా. చింతోజు మల్లికార్జున్ వక్తగా ప్రసంగించనున్నారని తెలిపారు. ' డా. సాగర్ల సత్తయ్య పద్య కవిత్వం, కథలు, సాహిత్య వ్యాసాలు ' అనే అంశంపై వక్తగా డా. మండల స్వామి , ప్రముఖ సాహితీవేత్తలు మేరెడ్డి యాదగిరి రెడ్డి, డా. తండు కృష్ణ కౌండిన్య, మునాసు వెంకట్, ఏబూషి నరసింహ హాజరుకానున్నట్లు తెలిపారు. కవులు,రచయితలు సాహిత్యాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

నవతెలంగాణ - నాంపల్లి

ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ బందును జయప్రదం చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆశా వర్కర్లతో కలిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శుభ శ్రీకి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగాబ ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించి పార్లమెంట్లో గిట్టుబాటు ధర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు రాథోడ్ కవిత, ఉపాధ్యక్షురాలు ఏదుళ్ళ కవిత, కమిటీ సభ్యులు ఏదుళ్ళ సునీత, విజయలక్ష్మి, శోభా, సునీత, ధనలక్ష్మి, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

నల్గొండ కలెక్టరేట్ : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల16న జరుగుతున్న సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం నల్లగొండ పట్టణ ఎగుమతి దిగుమతి హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణ సిమెంట్ అండ్ స్టీల్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వనమా దామోదర్, ప్రధాన కార్యదర్శి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి కస్పరాజు కృష్ణ లకు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంఘటిత రంగంలో



పనిచేస్తున్న హమాలీలకు హమాలీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నలగొండ పట్టణ ఎగుమతి దిగుమతి హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఆవురేసు మారయ్య, కార్యదర్శి కాడింగ్ రవి, షాపు హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : ఈనెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య కోరారు. శుక్రవారం మండల పరిధిలోని ఉన్న అన్ని వర్గాల కార్మికులతో కలిసి రైస్ మిల్ యజమానికి సమ్మె నోటీసు అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో మరో నాలుగు లేబర్ కోట్లను తీసుకువచ్చిందన్నారు. కనీస వేతనం రూ.26 వేల ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు ఆర్ జోహార్ లాల్, రాందాస్, శంకర్, బిచ్చ, పకీర, బాల , హేము, సుక్య బోడ తదితర కార్మికులు పాల్గొన్నారు.

డిండి : ఈనెల 16న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి మైనుద్దీన్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు కార్మికులకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలం కందుకూరు గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం జెండా ఆవిష్కరించేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 30 సంవత్సరాలు పోరాటాలు చేసి సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేసుకుంటే, ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పక్కదారి పట్టించే విధంగా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భవనిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఎలిమినేటి దేవయ్య, వర్కింగ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల ప్రవీన్ స్థానిక సర్పంచులు, వార్డు మెంబర్లు, సూరి, భవననిర్మాణ కార్మిక సంఘం గ్రామ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు రాగం కూర్మయ్య, బేతాళ సుధాకర్, పానుగంటి నాగరాజు, నారిమల సుందరయ్య, పర్వతాలు, చిట్టిబాబు, వేమయ్య, వెంకటయ్య, చంద్రయ్య, వెంకటేష్ కృష్ణయ్య, శ్రీను, సోమయ్య, విజయ్, అంజనేయులు, నారయ్య, బుచ్చయ్య తదిరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
2
శనివారం | ఫిబ్రవరి 03. 2024 | www.navatelangana.com

కలెక్టరేట్‌లో ఏటీఎం ప్రారంభం

- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



ఎస్‌బీఐ ద్వారా ఏర్పాటు చేసిన ఏటీఎం ద్వారా ఉద్యోగులకు, కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలకు మెరుగైన సేవలందాలని కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్‌లోని జీ2 రూంలో ఏర్పాటు చేసిన ఎస్‌బీఐ, ఐఏటీఎంను ఏజీఎం జ్యోతిలక్ష్మితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అడిగిన వెంటనే ఏటీఎం ఏర్పాటు చేసినందుకు ఆర్ఎంకు, బ్యాంకు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.త్వరలో ఎస్‌బీఐ కలెక్టరేట్ బ్రాంచిని ప్రారంభించనున్నట్టు పేర్కొన్నారు. కలెక్టరేట్లోని వివిధ శాఖల సిబ్బందికి కలెక్టరేట్ సందర్శకులకు ఏటీఎం చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్‌డీఎం బాపూజీ, జిల్లా అధికారులు, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న చెవిటి వెంకన్న

నవతెలంగాణ-నాగారం

కాంగ్రెస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్ శుక్రవారం గాంధీభవన్‌లో భువనగిరి ఎంపీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు.ఈయన 30 ఏండ్లుగా పార్టీ బలోపేతం కోసం పని చేశారు.పార్టీ అధికారంలో లేని సమయంలో కూడా పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ ఆత్మవిశ్వాసాన్ని నింపి పార్టీ గెలుపు కోసం ఎంతో కృషి చేశారు.ఆయనకు ఎంపీ టికెట్ కేటాయించాలని బీసీ,ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలు ఆశిస్తున్నాయి.ఆయన వెంట కాంగ్రెస్ భువనగిరిపార్లమెంట్ నాయకులు చల్లా తేజ, డాక్టర్ ప్రదీప్, గడాలె నరేష్,రేగటి రవి, వెంకన్నరేట్నేని శ్రీనివాస్ ఉన్నారు.



సమస్యల నిలయంగా గుడిబండ ప్రాథమిక పాఠశాల

- విద్యార్థులకు బోరు నీళ్లే దిక్కు
- ఊరంతా నాయకులే..పట్టించుకునే నాథుడే లేడు
- బాత్రూంకు వెళ్లాలన్న నీళ్లు లేక ఇబ్బందులు

నవతెలంగాణ-కోదాడరూరల్



మండలపరిధిలోని గుడిబండ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల సమస్యలకు నిలయంగా మారింది.పాఠశాలలో సుమారు 60 మందికి పైగా విద్యార్థులు ఉన్నారు.పాఠశాల ఆవరణలో రెండువాటర్ ట్యాంకులు ఉన్నా చుక్క నీరివ్వని పరిస్థితి నెలకొంది. దీంతో విద్యార్థులు శిథిలావస్థకు చేరిన బోరు నీళ్లు తాగాల్సిన పరిస్థితి. ఆ బోరు నీళ్లు కూడా సిలువ వాసన రావడంతో విద్యార్థుల అవస్థలు వర్ణణాతీతం.ఊరు నిండా నాయకులే ఉన్నా పట్టించుకున్న నాథుడే లేడు. విద్యార్థులు బాత్రూంకి వెళ్లాలన్న కనీసం నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారు.మంచినీటి నల్లా ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులు కోరుతున్న పట్టించుకున్న పాపాన పోవట్లేదని అధికారులు తెలుపుతున్నారు. అధికారులను అడిగితే మిషన్ భగీరథ వాళ్ళని అడగాలని అంటున్నారు.. వారిని అడిగితే కాంట్రాక్టర్ ను అడగాలని ఒకరిపై మరొకరు చెబుతూ కాలమెళ్లదీస్తున్నారు.దీంతో విద్యార్థులు ఆ బోర్ నీళ్ళు తాగి అనారోగ్యానికి గురవుతారని తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి మినరల్ వాటర్ ఏర్పాటు చేయాలని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు కోరుతున్నారు

నల్లా ఏర్పాటు చేస్తాం-కార్యదర్శి ఫాతిమా

మండల పరిధిలోని గుడిబండ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మేము నల్లాకు కనెక్షన్ ఇచ్చాం. కానీ మిషన్ భగీరథ వాళ్ళు దాని పైపులైను కనెక్షన్‌ను తొలగించారు. కాంట్రాక్టర్ చొరవ తీసుకొని నల్లా ఏర్పాటుకు సహకరించాలి.



16న దేశవ్యాప్త కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ఈనెల 16న జరుగు దేశవ్యాప్త కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ పిలుపునిచ్చారు.మండలపరిధిలోని లింగాల గ్రామంలో శుక్రవారం నిర్వహించిన హమాలీ బిల్డింగ్ వర్కర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్రంలో బీజేపీ అధికారంలోకొచ్చి పదేండ్లవుతున్నా ప్రజాసమస్యలను పట్టించు కోవడంలేదన్నారు.ప్రభుత్వరంగసంస్థలను అమ్ము తుందన్నారు.రైతులు, కార్మికులు ఎంతో పోరాడి సాధించుకున్న రైతాంగ కార్మిక చట్టాలను రద్దుచేస్తూ వాటి స్థానాల్లో నాలుగులేబర్‌కోడ్‌లు తెచ్చిందన్నారు. కనీస వేతనాలను నిర్ణయించి విధానానికి స్వస్తి పలికిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బుచ్చిరాములు, సోమయ్య, వెంకన్న, కోటయ్య, రామంజి, పుల్లయ్య సైదులు, తిరుపయ్య, నాగయ్య, సైదులు, రమేష్, రాములు, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.



కోదాడలో..

కోదాడరూరల్: ఈనెల 16వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే కార్మికుల సమ్మె ను జయప్రదం చేయాలని సీఐటీయూ కమిటీ సభ్యులు ముత్యాలు కార్మికులను కోరారు. శుక్రవారం పట్టణంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశం నిర్వహించారు.అనంతరం ఎంఈఓ సలీం షరీఫ్‌కు సమ్మె నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షురాలు గురజాల తిరుపతమ్మ సైదమ్మ,బుజ్జి, రోజానమ్మ, శారద, చిట్టెమ్మ ,నాగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఆదాయపు పన్ను టీడీఎస్‌పై సెమినార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలోని డ్రాయింగ్, డిసబర్స్మెంట్ అధికారులకు ఆదాయ పన్ను శాఖ, టీడీఎస్‌పై హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఈనెల 6న 11:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో సెమినార్ ఉంటుందని కలెక్టర్ ఎస్.వెంకట్రావు శుక్రవారం తెలిపారు.సెమినార్‌కు జిల్లాలోని డ్రాయింగ్ అండ్ డిసబర్స్మెంట్ అధికారులు (డీడీఓ)తప్పక హాజరుకావాలని తెలిపారు.

బీసీ ఉద్యోగులు సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్





తెలంగాణ బీసీ ఉద్యోగులు సంఘం జిల్లా కమిటీకి ఎన్నుకున్నట్టు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, కార్యదర్శి మహేంద్రసాగర్‌లు తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా భూపతి వెంకటయ్య, ఆకాష్‌వర్మలతో పాటు జిల్లా కమిటి ఎన్నుకున్నామని వారు ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యార్థులకు స్టీల్‌గ్లాసుల పంపిణీ అభినందనీయం

నవతెలంగాణ-నూతనకల్

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న నిరుపేద విద్యార్థులకు స్టీల్ గ్లాసులను పంపిణీ చేయడం అభినందనీయమని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.శివయ్య అన్నారు శుక్రవారం మండల పరిధిలోని పెదనెమిల ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థి సోదరులు సామా రాజశేఖర్ రెడ్డి, రాకేష్ రెడ్డి వారి తండ్రి మల్లారెడ్డి జ్ఞాపకార్థం రాష్ట్ర ప్రభుత్వం అందించే రాగి జావ తాగేందుకు విద్యార్థులకు 120 స్టీల్ గ్లాసులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మధు, ఉపాధ్యాయులు హరికృష్ణ చారి, ఉమారాణి, కవిత, ఉప్పయ్య నాయక్, వెంకయ్య,పద్మావతి,మంజుల, శ్రీదేవి, పూర్వ విద్యార్థులు మధు, మహేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటుదాం

- 4న బిఆర్ఎస్ కోదాడ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం
- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-కోదాడ రూరల్



వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటుదామని మాజీ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జి బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.శుక్రవారం పట్టణంలోని ఆపార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాగార్జునసాగర్ లెఫ్టకెనాల్ ద్వారా నల్లగొండ జిల్లా ప్రజలకు సాగు నీరందించకుండా ఖమ్మం జిల్లాకు తరలించడం , దీనిపై నల్లగొండ జిల్లా ప్రజాప్రతినిధులు నోరు మెదపకపోవడం దురదృష్ట కరమన్నారు. కాంగ్రెస్ ప్రజలకిచ్చిన హామీల అమలు కోసం ప్రజల పక్షాన పోరాడుదామని తెలిపారు.ఆరు గ్యారంటీల అమలుపై సీఎం రేవంత్‌రెడ్డి చేతులెత్తాశారని తెలిపారు. కేంద్రంలో తాము అధికారంలోకి వస్తేనే గ్యారంటీలను అమలు చేస్తామంటున్నారని విమర్శించారు. ఆ పార్టీకి గతంలో వచ్చిన సీట్లు కూడా రావన్నారు. ఇండియా కూటమిలో ముఖ్యమైన పార్టీలు వెళ్లిపోయాయని తెలిపారు.ప్రజల సమస్యలపై పోరాడే వారికే భవిష్యత్ మనకే ఉంటుందని చెప్పారు. ఓటమిపై సమీక్ష జరుపుకుని ప్రజల పక్షాన నిలబడుదామన్నారు.త్వరలో జరగనున్న వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక నేపథ్యంలో ప్రజాప్రతినిధులు ఓటరుగా నమోదు చేసుకోవడంతో పాటు తమ నియోజకవర్గంలోని అర్హులైన పట్టభద్రులను ఓటరుగా నమోదు చేసుకునేలా కృషి చేయాలన్నారు.ఈనెల 4న గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్‌హాల్ లో జరిగే విస్తృత సమావేశానికి పార్టీ కార్యకర్తలు, నాయకులు ఉదయం 10 గంటలకు సమావేశం హాజరుకావాలని పిలుపు నిచ్చారు. పట్టణంలోని 18వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ మహిళా నాయకురాలు మాధవిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. అధికారంలో ఉన్నామని మా వాళ్ళ పై దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. దాడులకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసు కోవాలని పోలీసు అధికారులకు సూచించారు.మహిళలపై దాడులు చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు.



మృతుల కుటుంబసభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నూతనకల్

మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ఇమ్మారెడ్డి చొక్కమ్మ , ఇరుగు హుస్సేన్‌లతో పాటు మండలాపరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన బాణాల చంద్రమ్మ ,బిక్కి పద్మ ఉప్పునూతల వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం తుంగతుర్తి శాసనసభ సభ్యులుమందుల సామేలు మృతుల కుటుంబసభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు.అనంతరం మృతుల చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి,పీఏసీఎస్ చైర్‌పర్సన్ నాగం జయసుధ, ఎంపీటీసీ పన్నాల రమ నాయకులు కట్ట మల్లారెడ్డి, తీగల గిరిధర్‌రెడ్డి, కళ్లెం కృష్ణారెడ్డి,పసుల అశోక్‌యాదవ్ చురకంటి చంద్రారెడ్డి, పన్నాల మల్లారెడ్డి, బాణాల సుదర్శన్‌రెడ్డి, బత్తుల నాగమల్లు, బాణాల మల్లారెడ్డి,కూసు వెంకన్న, పెద్దింటి మోహన్‌రెడ్డి, బొడ్డుపల్లి అంజయ్య, పచ్చిపాల వెంకన్న, పాల్వాయి నాగరాజు, బత్తుల వెంకట్‌నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమం కోసం ఆగ్రోఫెడ్ పనిచేయాలి

- ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-మద్దిరాల



నాఫెడ్ సహకారం తో ఏర్పాటు చేసిన ఆగ్రోఫెడ్ రైతు ఉత్పత్తిదారుల సంఘం రైతు సంక్షేమం కోసం పనిచేయాలని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేలు సూచించారు.శుక్రవారం మండలకేంద్రంలో ఆగ్రోఫెడ్ రైతు ఉత్పత్తిదారుల సంఘం కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని రైతు అభివృద్దే ధ్యేయంగా పని చేస్తుందన్నారు.ఈ సంస్థ రైతు అభివృద్ధికి కృషి చేస్తే తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మార్త అనితకృష్ణమూర్తి, తహసీల్దార్ అమీన్‌సింగ్, ఎంపీడీవో సరోజ, ఏడీఏ జగ్గునాయక్, ఉద్యానవన శాఖ అధికారి.స్రవంతి, ఏఓ వికాస్ పాటిల్,మండల పశు వైద్యాధికారి ఆసీఫ,ఆగ్రోఫెడ్ రాష్ట్ర కోఆర్డినేటర్ సంగమహేశ్వర్, జిల్లా కోఆర్డినేటర్ చంద్రశేఖర్, సీఈఓ సాయిశంకర్, సైదులు, డైరెక్టర్లు,వడ్లాణం రవీందర్,అమృతమల్లు, కొమ్ము అంజయ్య పాల్గొన్నారు.

శ్రీ సంతోషి మాత ఆశీస్సులతో ..ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి

- రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ జిల్లాఅధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య

నవతెలంగాణ-సూర్యాపేట

శ్రీ సంతోషి మాత అమ్మవారి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్టు



రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య తెలిపారు.శుక్రవారం స్థానిక శ్రీ సంతోషి మాత దేవాలయంలో అమ్మవారిని దర్శించుకొని ఆయన ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు వంశీకృష్ణశర్మ అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలతో పాటు బ్రాహ్మణ ఆశీర్వచనం అందజేశారు. అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయోధ్య మందిర ప్రతిష్ఠ సందర్భంగా అమర్నాథ్ సేవా సమితికి 200 క్వింటాళ్ల బియ్యం అందజేసినట్టు తెలిఅపరు. శ్రీ సంతోషిమాత దేవాలయంలో జరుగు అన్నప్రసాద కార్యక్రమానికి ఆర్థికసాయం అందజేశారు.దేవాలయానికి ఎల్లప్పుడూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్తా, బ్రాహ్మాండ్లపల్లి మురళీధర్, కమిటీ సభ్యులు భేలిదే అశోక్, దేవరశెట్టి సోమయ్య,పాలవరపు రామమూర్తి,తాళ్లపల్లి రామయ్య, నామిరెడ్డి పాపిరెడ్డి, ముదిరెడ్డిలింగారెడ్డి,దేవరశెట్టి శ్రీకాంత్, దేవాలయం మేనేజర్ బచ్చుపురుషోత్తం, జగదీశ్వరి, తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేకాధికారుల పాలన ప్రారంభం

నవతెలంగాణ-నేరేడుచర్ల

సర్పంచుల పదవీకాలం జనవరి 30తో ముగియడంతో గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైంది.కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని ప్రత్యేక అధికారులు నియమించారు దీనిలో భాగంగా శుక్రవారం నాడు మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామంలో తహసీల్దార్ సైదులుగౌడ్ గ్రామ ప్రత్యేక అధికారిగా బాధ్యత స్వీకరించారు.అనంతరం గ్రామపంచాయతీ రికార్డులను, క్యాష్ బుక్,అన్ని రిజిస్టార్లను పరిశీలించారు. గ్రామపంచాయతీ సిబ్బందితో సమావేశం నిర్వహించి వారికి తగిన సూచనలు చేశారు. వేసవికాలం సమీపిస్తున్న సందర్భంగా గ్రామంలో ఉన్న ఆరు బోర్లు పనిచేస్తున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని రాత్రిపూట విద్యుత్ దీపాల (స్ట్రీట్ లైట్స్) గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి పోలిశెట్టి శ్రీనివాస్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో శాంతియుత వాతావరణం నెలకొల్పాలి

- సూర్యాపేట డీఎస్పీ నాగభూషణం

నవతెలంగాణ-అర్వపల్లి



గ్రామాల్లో శాంతియుత వాతావరణం నెలకొల్పాలని సూర్యాపేట డీఎస్పీ నాగభూషణం అన్నారు.శుక్రవారం ఆయన స్థానిక పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి నూతనంగా విధుల్లోకి చేరిన ఎస్సై మహేంద్రనాథ్‌కు, పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసు కోవాలన్నారు.శాంతియుతంగా గ్రామాల్లో ప్రజలకు ప్రత్యేక అవగాహన కల్పించాలన్నారు. రికార్డులను పరిశీలించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రవి, రైటర్ రాజా, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల దాహార్తిని తీర్చాల్సిందే

నవతెలంగాణ-సూర్యాపేట

నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ద్వారా లిఫ్ట్ నుండి నీరు విడుదల చేసి చెరువులను, కుంటలను నింపి ప్రజల దాహార్తిని,పంటల ఎండిపోకుండా కాపాడాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వెంకటరెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు, జిల్లా సహాయ కార్యదర్శి దేవరం వెంకట్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.శుక్రవారం స్థానిక నీటి పారుదల శాఖ జిల్లా కార్యాలయంలో చీఫ్ ఇంజనీర్‌కు వారు వినతిపత్రం అందజేసి మాట్లాడారు.ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల వలన నాగార్జునసాగర్ డ్యామ్‌లోకి నీళ్లు రాలేదని తెలిపారు. దీంత వానాకాలం, యాసంగి సీజన్లలో సాగర్ ఆయుకట్టుకు నీరు వదలలేదని పేర్కొన్నారు. నీరు వదలని కారణంగా సాగర్ ఆయుకట్టు కింద ఉన్న రైతులు వ్యయ ప్రయాసలకోర్చి రూ.లక్షలు హెచ్చించి బోర్లు, బావులు తవ్వుకొని సాగర్ ఆయుకట్టు కింద దాదాపు 30 శాతం ఆయుకట్టులో వరిసేద్యం చేశారన్నారు. బోర్లకు 24 గంటల కరెంట్ వలన నీరు అందక భూగర్భజలాలలు పడిపోయి బోర్లు సరిగా నీరు పోయడం లేదన్నారు.దీంతో తాగునీటి ఎద్దడి ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.



4న ఫస్ట్ ఉమ్మడినల్లగొండ జిల్లా ర్యాంకింగ్ చెస్‌టోర్నమెంట్

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ రాష్ట్ర చెస్ అసోసియేషన్ సహకారంతో ఈ నెల 4న ఫస్ట్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్టు చెస్ అసోసియేషన్ జిలాఅధ్యక్ష, కార్యదర్శులు గండూరి కృపాకర్, ఎల్.సతీష్‌కుమార్‌లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కిరాణా మర్చంట్ అసోసియేషన్ హాల్ క్రీడలు జరుగుతాయని పేర్కొన్నారు. అండర్- 9,11,13,15. బాయ్స్ అండ్ గర్ల్స్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఆసక్తి కలవారు ఆదివారం ఉదయం10 గంటలలోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి నల్లగొండ జిల్లా చెస్ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు ఎల్.సతీష్‌కుమార్ సెల్ : 8555008996, 9394753343 సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలి

- టీపీసీసీ రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షుడు సిరాజుద్దీన్

నవతెలంగాణ-సూర్యాపేట



రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌అభ్యర్థులను గెలిపించి రాహుల్ గాంధీని ప్రధాని చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని టీపీసీసీ రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు సిరాజొద్దీన్ పిలుపునిచ్చారు. శుక్రవారం కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ముస్లిం మైనార్టీ సంఘ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐక్యమత్యంతో ఉండి సమస్యలు పరిష్కారం చేసుకుంటూ కాంగ్రెస్ బలోపేతం కోసం పనిచేయాలన్నారు.పదేండ్లుగా పార్టీ కోసం పని చేసిన వారికి తప్పకుండా పదవులు లభిస్తాయన్నారు.ఈ సందర్భంగా ఆయనకు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ జిల్లా అధ్యక్షులు నిజామొద్దీన్, పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, సిద్దిక్,మైనార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ గౌస్,జిల్లా ఉపాధ్యక్షులు ముజాఉద్దీన్, తన్వీర్,చివ్వేంల మైనార్టీ అధ్యక్షులు ఎం డి జాఫర్,ఆత్మకూరుమైనార్టీ అధ్యక్షులు నజీర్,సాజిత్, సలీం, సిద్దిక్,మున్నా, ఫయాజ్,చాంద్, నసీర్,తదితరులు పాల్గొన్నారు.

ఆల్ హమాలీ కార్మికులకు సంక్షేమబోర్డును ఏర్పాటు చేయాలి

- ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట



ఫిబ్రవరి 16న దేశ వ్యాప్తంగా జరుగు పారిశ్రామిక గ్రామీణ బంద్‌లో ఆల్ హమాలీ వర్కర్స్ అంతా పాల్గొని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేసి సంక్షేమ బోర్డు ను సాధించుకోవాలని ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.శుక్రవారం పట్టణంలోని సూపర్ కొట్లు హమాలీ కార్మికుల చేత పారిశ్రామిక గ్రామీణ బంద్ పోస్టర్ విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. వివిధ రంగాలలో హమాలీలు జిల్లాలో 50వేలకు పైగా ఉన్నారన్నారు.వారికి ఏడాదిలో 100 రోజులో పని ఉంటుందన్నారు. మిగతా రోజుల్లో ఖాళీగా ఉండాల్సి వస్తుందన్నారు. ఏండ్ల తరబడి హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని పోరాటాలు చేస్తున్నా ప్రభుత్వాలు కనీసం పార్లమెంట్‌లో చర్చకు పెట్టలేదన్నారు.హమాలీలకు వయస్సుతో సంబంధం లేకుండా రూ.5 వేలపింఛన్, ఇంటిస్థలంతో పాటు ఇంటినిర్మాణానికి రూ.5లక్షలివ్వాలని కోరారు.ఆరోగ్యభద్రత, ప్రమాదబీమాపథకం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు వల్లపుదాసు సాయికుమార్, హమాలీ సంఘం అధ్యక్షుడు ఎరుకల వెంకన్న, శంభయ్య, అర్వపల్లి, నారాయణ, సత్యనారాయణ, లింగయ్య, గోపి, నర్సయ్య గణేష్, రాములు, తదితరులు పాల్గొన్నారు.



ప్రభుదాస్ ఆయురారోగ్యాలతో జీవించాలి

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాలో సీనియర్లు,దేవుని సేవలో అనుభవం కలిగిన దైవజ్ఞులు,సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ పాస్టర్ రెవ.డాక్టర్ మెన్ ఆఫ్ గాడ్ ప్రభుదాస్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని రెవ డాక్టర్ మామిడి శ్యామ్‌సన్ అన్నారు.ఆయన సేవ జీవితాన్ని 48వ సంవత్సరంలోనికి అడుగుపెట్టిన సందర్భంగా శుక్రవారం స్థానిక తన నివాసంలో ఆయన్ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెవ డీ.పౌల్,డాక్టర్ చెక్ ప్ జే,పూర్ణ శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

రజనీకుమారికి శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు

నవతెలంగాణ-సూర్యాపేట

కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమీషన్ మెంబర్‌గా నియమించబడిన సూర్యాపేటకు చెందిన సీనియర్ నాయకురాలు పాల్వాయి రజనీకుమారి టీపీఎస్సీ మెంబర్ హోదాలో మొదటిసారిగా పట్టణానికి విచ్చేసిన సందర్భంగా పలువురు నాయకులు ఆమెను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు దశాబ్దాల నుండి ప్రజలకు సేవజేస్తున్న రజనీకుమారి సేవలను గుర్తించి టీపీఎస్సీ మెంబర్‌గా నియమించిన సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు బండారు రాజా, బైరు వెంకన్నగౌడ్, కాకి కృపాకర్‌రెడ్డి, ప్రభుత్వ న్యాయవాది గుడిపూడి వెంకటేశ్వరరావు, పోలబోయిన నర్సయ్య , తప్పిగాంధీ, ఆయూబ్‌ఖాన్, దాసోజు జానకిరాములు, బోళ్ల శ్రీనివాస్‌రెడ్డి, ఆదిసత్యం, మునీర్‌ఖాన్, శ్రీకాంత్‌రెడ్డి, మోదుగు వెంకట్‌రెడ్డి, రాము, రంగారావు తదితరులు పాల్గొన్నారు.



ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠినచర్యలు

నవతెలంగాణ-మద్దిరాల

పర్మిషన్ లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే ట్రాక్టర్లను సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై మధునాయుడు అన్నారు.శుక్రవారం జాజిరెడ్డిగూడెం చెందిన మహేష్ చెందిన ట్రాక్టర్‌తో మూసి వాగు నుండి అనుమతులు లేకుండా మద్దిరాలకు అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా ట్రాక్టర్‌ను పట్టుకుని మహేష్‌పై కేసు నమోదు చేశామన్నారు.

డిజిటల్ క్లాస్‌రూమ్ ఇన్‌స్టాలేషన్ ప్రోగ్రాంలో..కుంభం కీర్తి



నవతెలంగాణ-భువనగిరిరూరల్

నియోజకవర్గంలోని పాఠశాలలో ట్రస్ట్ ఆధ్వర్యంలో కుంభం కీర్తిరెడ్డి త్వరలో ప్రారంభించబోతున్న డిజిటల్ క్లాస్ రూమ్స్ ఇన్‌స్టాలేషన్ కోసం సీడ్స్ ఇంపాక్ట్ ఆర్గనైజేషన్ తరపున డెమో నిర్వహణ కార్యక్రమంలో ఆమె హాజరై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలతో కలిసి ముచ్చటించి, వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం పిల్లలలో కలిసి డిజిటల్‌క్లాస్ రూమ్స్ డెమో కార్యక్రమంలో పాల్గొని, అది పిల్లలకు ఎలా వినియోగించుకోవాలి, ఎలా ఉపయోగ పడుతుంది, వివిధ అంశాలపైన పిల్లలకు అవగాహన కల్పించారు.

నవతెలంగాణ

నమ్మకమైన తెలుగు దినపత్రిక

యాదాద్రి భువనగిరి

శనివారం | ఫిబ్రవరి 03, 2024 | www.navatelangana.com

కుటుంబానికి అండగా ఉంటాం: గొంగిడి సునీత



నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

మండల పరిధిలోని మాసాయిపేటలో బీఆర్ఎస్ మండల సోషల్ మీడియా కన్వీనర్ ఎండీ అన్వర్ మాతృమూర్తి ఇటీవలే మరణించగా ఆ కుటుంబాన్ని మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి శుక్రవారం పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బండబాల సిద్దులు, సీనియర్ నాయకులు ఇంద్రసేనారెడ్డి, ఆలేరు నియోజకవర్గం యూత్ ఉపాధ్యక్షులు భోలు, బాల్ రెడ్డి, సుంచు భాస్కర్, మైలారం నరసింహులు, సింగం విజయ్, మైలారం స్వామి, మైలారం మధు, బండ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు ఉపాధిహామీ పనులు కల్పించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఉపాధి హామీ పనులలో అర్హత కలిగిన వారికి పని కల్పించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం జాతీయ ఉపాధిహామీ దినోత్సవాన్ని పురస్కరించుకొని బొమ్మలరామారం మండలం హనుమాపురం గ్రామంలో చెరువు పూడిక తీస్తున్న పని ప్రదేశానికి ఆయన వెళ్లి పనికి హాజరైన 77 మంది కూలీలను పలకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వంద రోజులు పని చేసిన ఇద్దరు కార్మికులను సన్మానించారు. ఉపాధి హామీ పనులలో అర్హత కలిగిన వారికి పని కల్పించాలని, అధిక శాతం కూలీలు హాజరయ్యేలా క్షేత్రస్థాయిలో తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కూలీలకు వంద రోజులు పని కల్పించడం జరుగుతుందని, ఉపాధి హామీ పనుల ద్వారా కమ్యూనిటీ పనులు జరిగి గ్రామాల అభివృద్ధే కాకుండా ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని అన్నారు. వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, ఉపాధిహామీ అధికారులు పాల్గొన్నారు. అనంతరం తుర్కపల్లి మండలం రాంపురంతండా లోని కస్తూరిబా గాంధీ





విద్యాలయాన్ని ఆయన సందర్శించారు. మోడల్‌స్కూల్‌లోని మధ్యాహ్న భోజనం వంటశాలను పరిశీలించి పరిశుభ్రంగా నిర్వహించాలని సూచించారు. కస్తూరిబా విద్యాలయంలో కిచెన్, స్టోర్ రూమ్ పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని, సూచించారు. విద్యార్థినుల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, మంచి మార్కులతో ఉత్తీర్ణులయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వెంట జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి ఉన్నారు.

ఉపాధిహామీ ఆవిర్భావ వేడుకల్లో..

మండల పరిధిలోని హన్మాపురం గ్రామంలో నిర్వహించిన ఉపాధి హామీ పథకం ఆవిర్భావ దినత్సవ వేడుకల్లో జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉపాధి హామీ పథకం వినియోగించుకొని ఉపాధి పొందుతూ ప్రజలు తమ కుటుంబాలతో పాటూ గ్రామం అభివృద్ధి చెందుతుందన్నారు. మెటీరియల్ పనుల వలన గ్రామంలో సిసి రోడ్లు గ్రామపంచాయతీ బిల్డింగులు అంగన్ వాడి కేంద్రాలు వ్యక్తిగత మరుగుదొడ్లు స్కూల్ టాయిలెట్లు కిచెన్ షెడ్లు వైకుంఠ ధామాలు, సెగ్రిగేషన్ షెడ్లు నిర్మాణం, నర్సరీ ప్లాంటేషన్ పైసా బావుల దగ్గరికి రోడ్లు కాలువలు చెరువులలో పూడికతీయుట నీటి కుంటలు, ఫారం పాండ్ ఫిష్ పాండ్ భూమి అభివృద్ధి మొదలగు పనులు జరుగుచున్నవి గ్రామాల్లో ఉపాధి హామీ పథకాన్ని వినియోగించుకొని సుస్థిర ఆస్తులను పెంపొందిస్తూ గ్రామ అభివృద్ధికి మరియు వ్యక్తిగత కుటుంబఅభివృద్ధికి దోహదం అవుతుంది తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డీఆర్డిఓ నాగిరెడ్డి, ఎంపీడీవో నరేందర్ రెడ్డి, ఏపీవో బాలస్వామి, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

గ్రామ ప్రజలకు అంబులెన్స్ అంకితం

- కేఎస్‌వీ ట్రస్ట్ చెర్మెన్ సామల భాస్కర్

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



క్రియేటర్ సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ సమకూర్చిన అంబులెన్స్‌ను గ్రామ ప్రజలకు అంకితం చేస్తున్నట్లు ఆ ట్రస్ట్ చైర్మెన్ సామల భాస్కర్ తెలిపారు. శుక్రవారం పుట్టపాక గ్రామంలో ఎల్బీనగర్‌లోని ఆసుపత్రి సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా ఉచిత వైద్య శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంబులెన్స్ ద్వారా ప్రజల ప్రాణాలు కాపాడటమే ట్రస్ట్ లక్ష్యమన్నారు. 24 గంటలు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అవసరం ఉన్న ప్రజలను హాస్పిటల్‌కు తీసుకు వెళ్తుందన్నారు. అత్యవసర సేవల నిమిత్తం హెల్ప్ లైన్ సెల్ నెం. 9542912346కు ఫోన్ చేయాలని తెలిపారు. వైద్య ఆరోగ్య శిబిరంలో జనరల్, బీపీ, షుగర్, ఆస్తమాలజీ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు స్టెల్లా, మోనా, వర్ష నర్సులు పూర్ణిమ, నవ్యశ్రీ, సనిజ, షాని, ఆకాష్‌లతో పాటు మార్కెటింగ్ బాలక్రిష్ణ, కెనరా బ్యాంక్ మేనేజర్ ప్రణీత్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు హనుమంత్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు విమల, వివిధ పార్టీల నాయకులు కత్తుల లక్ష్మయ్య,దేప విప్లవ రెడ్డి ,రాష్ట్ర పద్మశాలి మహిళా సంఘం ఉపాధ్యక్షులు సామల విజయలక్ష్మి, జిల్లా అధ్యక్షులు గజం పుష్పలత, వార్డుమెంబర్ దోటి లింగయ్య, చుక్క జయమ్మ, అబ్బయ్య, ఐతరాజు రాములు,హెల్త్ ఏఎస్ఎం మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి దివీస్ కృషి అభినందనీయం

నవతెలంగాణ-చౌటుప్పల్



విద్యాభివృద్ధికి దివీస్ లాబోరేటరీస్ లిమిటెడ్ అందిస్తున్న కృషి ఎంతో అభినందనీయమని కౌన్సిలర్లు బండమీది మల్లేశం, బత్తుల రాజ్యలక్ష్మీ అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, తాళ్లసింగారంలోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు దివీస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్ జయంత్‌కుమార్ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీచేశారు. లక్షా 90వేల రూపాయల విలువైన స్కూల్ బ్యాగులు, పాదరక్షలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె.శ్రీనివాసులు, కంచర్ల హర్షవర్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయులు మాధవరెడ్డి, దివీస్ సీఎస్ఆర్ ఇన్‌ఛార్జీ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీఐకి సన్మానం



నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి టౌన్ నూతన సీఐ సురేష్ కుమార్‌ను బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోది రాందేవ్ యాదవ్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ అగ్రవర్ణ పేదలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, త్వరలో ఎలక్షన్స్ ఉన్నందున రాజకీయ ఒత్తులకు లోన్ అవుతున్నందున టౌన్‌లో పోలీస్ పికేట్లు ఏర్పాటు చేయాలని మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని అందరికీ సమాన న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవికుమార్, మహేష్, లింగస్వామి, అశోక్‌లు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీపీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మండలపరిషత్తు అధ్యక్షులు తాడూరి వెంకట్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం పట్టణకేంద్రంలోని అమ్మానాన్నా అనాథాశ్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. అనంతరం అనాథాశ్రమంలోని 680 మంది అనాథలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రెండు రోజుల్లో దుప్పట్లు, సోఫాలను ఆశ్రమానికి అందిస్తానని వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య కాంగ్రెస్‌పార్టీ బ్లాక్, మున్సిపల్, మండల అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహాగౌడ్, బోయ దేవేందర్, సింగిల్‌విండో వైస్‌ఛైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, ఎంపీటీసీ మందుల శ్రీశైలం, దోసపాటి జంగయ్యగౌడ్, కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్, వెల్గ రాజశేఖర్‌రెడ్డి, కొసనం రాకేశ్‌రెడ్డి, దొనకొండ కృష్ణ, కొసనం భాస్కర్‌రెడ్డి, కంది భూపాల్‌రెడ్డి, ఊదరి నర్సింహా పాల్గొన్నారు.

లింగ నిర్ధారిత వీర్యం ద్వారా మొదటి ఆడదూడ జననం

నవతెలంగాణ-రాజపేట

లింగ నిర్ధారిత వీర్యం ద్వారా వేగంగా పశుసంతతిని అభివృద్ధిచేసే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాజాపేట మండలం బసంతాపురం గ్రామంలో మొదటి ఆడ దూడ జన్మించిందని పశు వైద్యాధికారి చంద్రారెడ్డి తెలిపారు. గత సంవత్సరం మే నెలలో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ద్వారా ప్రభుత్వపరంగా కృత్రిమ గర్భధారణలో లింగ నిర్ధారిత వీర్యం పాడి రైతుల పాడి పశువులకు అందుబాటులోకి తెచ్చి శ్రద్ధ ఉన్న పాడి రైతుల పశువులకు ఇప్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ద్వారా టీఎస్‌యల్, డిఎడిఎల్‌డిపి ద్వారా సబ్సిడీ పై ఇట్టి వీర్యం అందుబాటులోకి తెచ్చి వాడి పశువుల సంఖ్యను వేగంగా అభివృద్ధి చేయుటకు సంకల్పించినట్లు చెప్పారు. రూ.475కి బదులు రూ.250 కే రైతులకు అందుబాటులో తెచ్చినట్లు చెప్పారు. టీఎస్ ఎల్డీఏ ద్వారా 4,246 లింగ నిర్ధారిత వీర్యం డోసులు ఇప్పటివరకు అందించినట్లు తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 874 డోసులు కృత్రిమ గర్భాధారణ ద్వారా ఇచ్చినట్లు ఇందులో 489 డోసులు యాదాద్రి జిల్లాలో ఇప్పించినట్లు చెప్పారు. జన్మించిన మొదటి దూడను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్య అధికారి



వీ. కృష్ణ , జిల్లా పశుగణాభివృద్ధి సంఘం కార్యనిర్వాహణ అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇట్టి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. ముఖ్య కార్యనిర్వాణాధికారి డాక్టర్ మంజువాణి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి చంద్రారెడ్డి, భాస్కర్, రైతులు మధుసూదన్ రెడ్డి, ప్రశాంత్, ఉపేందర్, మహిపాల్ రెడ్డి,మధుసూదన్, మెండు వెంకటరెడ్డి,గోపాలమిత్ర సూపర్వైజర్ భానుచందర్, గోపాలమిత్రలు బాలకిషన్, రామచందర్, శ్రీశైలం, మహేష్, పరశు రాం, శ్రవణ్ పాల్గొన్నారు.

పులి సంచారంతో భయం భయం



నవతెలంగాణ-రామన్నపేట

చిట్యాల-రామన్నపేట రైల్వే ట్రాక్ మధ్య 45వ మైలురాయి వద్ద పెద్దపులి పట్టాలు దాటిందన్న సమాచారం నల్గొండ నుంచి బీబీనగర్ వైపుకు వెళ్తున్న గూడ్స్ రైలు గాడ్ రామన్నపేట రైల్వే స్టేషన్ మాస్టర్‌కు స్పష్టమైన సమాచారమిస్తూ ట్రాక్ మెన్, సిబ్బంది, పరిసర ప్రాంతాల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండేటట్లు చూడండి అంటూ తెలిపినట్లు స్థానిక రైల్వే స్టేషన్ మాస్టర్ తెలిపారు. రైల్వే పట్టాలు దాటుతూ పెద్దపులి కనిపించిందన్న సమాచారం సోషల్ మీడియాలో విపరీతమైన వైరల్ కావడంతో ఇది నిజమా అంటూ అధికారులను స్థానిక రిపోర్టర్లను ప్రజలు అడుగుతూ నిజనిర్ధారణ చేసుకొని భయాందోళన వ్యక్తం చేశారు. కొమ్మయిగూడెం, రామన్నపేట దాని చుట్టుపక్కల ఉన్న పరిసర ప్రాంతాల ప్రజలు, రైతులు భయం భయంగా కనిపించారు. పశువులను, గొర్రెల, మేకలను కాపాడుకోవడం కోసం తగు ఏర్పాట్ల కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న సమాచారంతోపాటు రైల్వే అధికారుల ఇచ్చిన సమాచారంతో స్థానిక సీఐ ఎస్ వెంకటేశ్వర్లు, అటవీ శాఖ అధికారులు తమ సిబ్బందితో రైల్వే ట్రాక్ వెంట ఆ పరిసర ప్రాంతాలలో పులి జాడ కోసం వెతుకుతూ రైతులకు, ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పులులు సంచరించడానికి, ఉండడానికి ఈ ప్రాంతం అనువైనది కాదని, అయినప్పటికీ జాగ్రత్తగా ఉండాలని, ఒంటరిగా తిరగవద్దని అధికారులు సూచించారు.

పంట పొలాలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

రైతులు వరి సాగులో పురుగు మందులు వాడకుండా జీవనయాత్రన పద్ధతుల ద్వారా సమగ్ర సస్య రక్షణ గిరిజన రైతులకు అవగాహన కల్పించారు. శుక్రవారం పోచంపల్లి మండల ఇంద్రియాల గ్రామపంచాయతీ పరిధిలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయం అఖిల భారత చీడపీడలు జీవన యాంత్రణ సమన్వయ కేంద్రం హైదరాబాదు నుండి శాస్త్రవేత్త డాక్టర్ రామకృష్ణ బాబు యాదాద్రి భువనగిరి జిల్లా నుండి డాట్ సెంట్రల్ శాస్త్రవేత్త అనిల్ కుమార్ రైతుల పొలాలను పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అగ్రికల్చర్ భూక్య దేవసింగ్ అగ్రికల్చర్ ఆఫీసర్ జై నరేష్ టి



శిరీష పవిత్ర కుమార్ జీవ నియంత్రణ సమన్వయ కేంద్రం సిబ్బందులు ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో డీఈవో ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని హన్మాపురం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా డిఈఓ కే నారాయణరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల స్లిప్ టెస్ట్ ను పరిశీలించారు. పరీక్ష నిర్వాహన తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఎనిమిదవ తరగతి విద్యార్థులకు గణితము అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించి, హాజరుకాని విద్యార్థులను వివరాలను అడిగి తెలుసుకుని ఎందుకు హాజరు కావడం లేదనీ, వారి తల్లిదండ్రులను పిలిపించి అడగాలని సూచించారు. ప్రతిరోజు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదవ తరగతిలో వివిధ సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాపై ఎమ్మెల్యేకి భహిరంగలేఖ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నిజంగా మీకు విలువలు ఉంటే వెంటనే ఆలేరులో అక్రమ ఇసుక రవాణా మరియు బెల్ట్ షాపులను నిషేదించాలని శుక్రవారం వాట్సాప్ గ్రూప్‌లలో బహిరంగలేక విడుదల అయింది. మీకు రాకజకీయ గురువులైన కోమటిరెడ్డి బ్రదర్స్ వారి నియోజకవర్గంలో సంపూర్ణ మద్యనిషేధం పాటించిన గ్రామాలకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి కి తొడ్పాటు అందిస్తున్నారు. అదే సమయంలో మీ పార్టీ ఎమ్మెల్యే ఉమ్మడి నల్లగొండలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టడం లో ప్రముఖ పాత్ర వహిస్తున్న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ వారి నియోజకవర్గం లో ఒకరు ఇసుక పై మరొకరు బెల్ట్ షాపులపై ఉక్కు పాదం మోపి నియంత్రణ చేసారు. మరి మీనియోజకవర్గంలో ప్రస్తుతం మీపార్టీ నాయకులు ఆలేరు పెద్దవాగు (బిక్కేరు వాగును) రోజుకు వందల ట్రాక్టర్‌లలో ఇసుక రవాణా చేస్తూ ఆలేరు రైతుల పాలిట శాపంగా మారి మీ పార్టీ నాయకులు లక్షల్లో సంపాదించుకుంటున్నారు. దీని పైన ఒక ఎమ్మెల్యే గా మీ వైఖరి ఏమిటి, అక్రమ రవాణాకు మీ అనుమతి వున్నట్టే,ఆలేరు ప్రజలు భావిస్తున్నారని, వెంటనే అక్రమ ఇసుక విచ్చల విడిగా నడుస్తున్న బెల్ట్ షాపుల మూసివేత కోసం త్వరగా మీరు స్పందించి చర్యలు తీసుకోవలని పర్యావరణ పరిరక్షణ సమితి సభ్యులు కోరుతున్నారు.

ప్రభుత్వ భూములను కాపాడాలంటూ నిరాహార దీక్షలు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



చౌటుప్పల్ పట్టణంలో అన్యాక్రాంతమౌతున్న సర్వే నెం:113, 114 లలో ప్రభుత్వ భూములను కాపాడాలని చౌటుప్పల్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏండ్ల తరబడి జర్నలిజాన్నే నమ్ముకుని విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు ఎర్రసాని సతీష్ యాదవ్(సూర్య), పిసాటి నాగరాజు రెడ్డి (ఆంధ్రజ్యోతి), సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి(వార్త), తంబరేణి రవీందర్(సాక్షి టీవీ), కరంటోతు లింగనాయక్(నవతెలంగాణ), బోదుల నరేష్ (న్యూస్360), తొర్పునూరి సాయిలు గౌడ్(బిఆర్‌కె న్యూస్), కొండమడుగు శ్రవణ్ కుమార్(సమర శంఖం), శ్యామల లింగస్వామి(నగరనిజం), పల్లపు కృష్ణ(నినాదం), కత్తుల రవి(మెట్రో ఉదయం), ఆరుట్ల లింగస్వామి(వార్త మిర్రర్), బొమ్మ మల్లేష్(ప్రజాజ్యోతి), ఉదరి శంకర్(క్రైమ్ మిర్రర్), వరికుప్పల తోసేశ్వర్(ప్రజా జాగృతి), మంచికంటి రమేష్ గుప్తా(సత్యా న్యూస్), కనకమోని శ్రీనివాస్(సీవీఆర్), చిలువేరు సంజీవ(దిశ) పాల్గొన్నారు.

రిక్కల ఇందిరా సత్తిరెడ్డికి ఘన సన్మానం



నవతెలంగాణ-చౌటుప్పల్

మండలపరిధిలోని ఎల్లగిరి గ్రామంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం వీడ్కోలు సమావేశం శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రిక్కల ఇందిరాసత్తిరెడ్డి, పాలకవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. గ్రామ పంచాయతీ సిబ్బందిని పాలకవర్గం సన్మానించింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి సర్పంచ్ రిక్కల ఇందిరాసత్తిరెడ్డి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సాయిరెడ్డి బుచ్చిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి నందగిరి భవానీ, వార్డుసభ్యులు కొలుపులపల్లి రవితేజ, రిక్కల సుహాసిని, కందగట్ల యాదిరెడ్డి, కొత్త సంతోష, సామ పద్మ, మారగోని పద్మ, కో ఆప్షన్ సభ్యురాలు లక్ష్మీబాయి, గ్రామస్తులు రిక్కల జంగారెడ్డి, భాస్కర్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, గోపాల్‌రెడ్డి, కొత్త పర్వతాలుయాదవ్, మారగోని అశోక్‌గౌడ్, మారగోని జంగయ్య కందగట్ల వెంకట్‌రెడ్డి, నోముల రాంరెడ్డి, బాలగోని నర్సమ్మ, జెర్రిపోతుల సుగుణమ్మ, మేకల పద్మ పాల్గొన్నారు.

గ్రామాలకు ప్రత్యేక అధికారులు

నవతెలంగాణ-రామన్నపేట

ఫిబ్రవరి 1తో సర్పంచుల పదవీకాలం ముగియడంతో మండలంలోని గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులను ప్రభుత్వం నియమించినట్లు ఎంపీడీవో జలంధర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రామన్నపేట, కొమ్మాయిగూడం గ్రామాలకు తహసిల్దార్ లాల్ బహదూర్, ఎన్నారం, బాచుప్పల గ్రామాలకు ఏ శివ గణేష్, నిర్నేముల, శోభనాద్రిపురం గ్రామాలకు ఏ శ్రీనివాస్, బోగారం, సిరిపురం గ్రామాలకు బి గాలయ్య, బి తుర్కపల్లి, కుంకుడుపాముల గ్రామాలకు డి శాంతి బాబు, ఇస్కిల్లా, కక్కిరేణి గ్రామాలకు జి జలంధర్ రెడ్డి, పల్లివాడ, సూరారం గ్రామాలకు ఎం శశిధర్ రెడ్డి, సర్నేని గూడెం, వెల్లంకి గ్రామాలకు పి ప్రశాంత్ రెడ్డి, కొత్తగూడెం, లక్ష్మాపురం గ్రామాలకు ఎస్ పద్మజ, దుబ్బాక, మునిపంపుల గ్రామాలకు ఎస్ శైలజ, నిధాన్ పల్లి, ఇంద్రపాలనగరం గ్రామాలకు వి అంజిరెడ్డి, జనంపల్లి, ఉత్తటూరు గ్రామాలకు వి షహనాజ్ లను నియమించినట్లు ఆయన వివరించారు.

ఐక్యమత్యంగా ఉంటేనే రాజ్యాధికారం సాధ్యం: బీర్ల

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఐక్యమత్యంగా ఉంటేనే రాజ్యాధికారం సాధ్యమౌతుందని రాష్ట్ర ప్రభుత్వం విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ పట్టణ కేంద్రంలో కురుమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా కురుమలు ఎమ్మెల్యే విప్ ఐలయ్యకి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యేని శాలువాతో ఘనంగా సన్మానించారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి కృషిచేయాలి

నవతెలంగాణ-రామన్నపేట

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గొరిగె సోములు కోరారు. మండలంలోని ఉత్తటూరు గ్రామంలో శుక్రవారం భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ సమావేశం నాయకులు వంగాల మారయ్య అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం ఉత్తటూరు భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) నూతన కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మేడి స్వామి, ఉపాధ్యక్షులుగా మేడి పరుశురాములు, ఉట్కురి నర్సింహ్మా, కార్యదర్శిగా యం.సురేష్, సహాయ కార్యదర్శులుగా మేడి వెంకన్న, కోశాదికారిగా కొల నాగరాజు, నూనె అంజయ్య, వడ్డెపల్లి స్వామి, మేడి స్వామి, బందేల ప్రవీన్, మేడి అంజయ్య కిష్టయ్య, మేడి మల్లయ్య తదితరులను ఎన్నుకున్నారు.

మండలంలో ప్రత్యేక అధికారులు వీరే

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మండలంలోని 25 గ్రామపంచాయతీలలో శుక్రవారం ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు తీసుకున్నారు. మండల తాహాసిల్దార్ శివకోటి హరికృష్ణ పంతంగి, గుండ్లబాయి మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.సందీప్ కుమార్ అంకిరెడ్డిగూడెం, కొయ్యలగూడెం, ఎల్లంబావి గ్రామ పంచయతీలలో ప్రత్యేక అధికారులుగా ఛార్జి తీసుకున్నారు. దండు మల్కాపురం తూప్రాన్ పేట మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, దామెర, చింతలగూడెం నాయబ్ తాహాసిల్దార్ బి.రాజేష్ రెడ్డి, అల్లాపురం, దేవలమ్మ నాగారం కే సందీప్ రెడ్డి పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎస్. లింగోటం ఎన్.మహేష్ రెడ్డి ఏఈ మిషన్ భగీరథ చిన్నకొండూరు పి దీప ఏఈ ఇరిగేషన్, ధర్మోజిగూడెం, ఎల్లగిరి, కైతాపురం సోమేశ్వర్ డిప్యూటీ తాహాసిల్దార్ ఆర్డీవో కార్యాలయం, ఆరెగూడెం, కాట్రేవు ఎస్ శేఖర్ డిప్యూటీ తాసిల్దార్ ఆర్డీవో కార్యాలయం, మసీదుగూడెం,పెద్ద కొండూరు సాయిబాబా ఏఈ మిషన్ భగీరథ, పీపల్ పహాడ్, ఎనగండితండ శ్రీనివాస్ డివిజనల్ అకౌంట్ ఆఫీసర్ మిషన్ భగీరథ జై కేసారం, నేలపట్ల ఏ.శ్రవణ్ కుంట్లగూడెం, మందోల్ల గూడెం బి.పృధ్వీరాజ్ వెటర్నరీ డాక్టర్లు గెజిటెడ్ అధికారులు ప్రత్యేక అధికారులుగా అదనంగా పదవి బాధ్యతలు తీసుకున్నార మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.సందీప్ కుమార్ తెలిపారు

జనసైనికుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



జనవరి 18న రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కొయ్యల గూడెం గ్రామానికి చెందిన సంగం చంద్రశేఖర్ కుటుంబానికి జనసేన పార్టీ ఆధ్వర్యంలో రూ.40 వేలను ఆ కుటుంబానికి శుక్రవారం జనసేన పార్టీ చౌటుప్పల్ మండలాధ్యక్షుడు శివారెడ్డి అందజేసి మాట్లాడారు. తమ నుంచి దూరమైన జన సైనికుడు క్రియాశీల సభ్యుడుకి పార్టీ అధినాయకత్వం నుంచి రూ.5 లక్షలు అందజేస్తామని కుటుంబ సభ్యులకి హామీ ఇచ్చారు. విరాళాలు అందించిన వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, మార్ల శ్రీశైలం, చెరుకు లింగస్వామి, మారగోని శివ, వెంకట్ పాల్గొన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్‌లు పట్టివేత

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని నాగారం సమీపంలోని మూసీ వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్టు వచ్చిన సమాచారం మేరకు స్థానిక పోలీసులు శుక్రవారం దాడులు నిర్వహించి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న బోలుగుల నర్సింహా, బోనగిరి సంజీవలకు చెందిన రెండు ట్రాక్టర్‌లను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్టు ఎస్సై మహేందర్ లాల్ తెలిపారు.

నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శనివారం | ఫిబ్రవరి 03, 2024 | www.navatelangana.com

దళిత సమగ్రాభివృద్ధిపై చిత్తశుద్ధి లేని కేంద్ర బడ్జెట్

- కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పరుశురాములు



నవతెలంగాణ-వేములపల్లి

పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంటు బడ్జెట్ దళితుల సమగ్ర అభివృద్ధి పై చిత్తశుద్ధి లేని బడ్జెట్ అని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులురెమిడాల పరశురాములు అన్నారు. శుక్రవారం స్థానికంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. బడ్జెట్ అంకెల్లో పెరుగుదల ఖర్చులో తరుగుదలగా ఉందన్నారు. దళితుల సమగ్ర అభివృద్ధి పట్ల స్పష్టత లేదన్నారు.మొత్తం బడ్జెట్ రూ.47,60కోట్లు కాగా దళితులకు సబ్ ప్లాన్ కింద రూ.165597 కోట్ల కేటాయించారని, గత బడ్జెట్ తో పోల్చితే అంకెల్లో పెరుగుదల ఉంది కానీ గతేడాది కేటాయించిన బడ్జెట్ లో 40శాతం నిధులు ఖర్చు చేయకుండానే మురుగబెట్టారని విమర్శించారు. ఈ మొత్తం బడ్జెట్ తీరు చుస్తే బడా పారిశ్రామిక వేత్తలకు ఊడిగం చేస్తూ పేదలకు ద్రోహం చేసేదిగా ఉందన్నారు.

హరీష్ రావును సన్మానించిన జిట్టా

నవతెలంగాణ-భువనగిరి



సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును తెలంగాణ ఉద్యమ నాయ కుడు బీఆర్ఎస్ నాయకులు జిల్లా బాల కృష్ణారెడ్డి పుష్ప గుచ్ఛము శాలువతో ఘనంగా సన్మానించారు. శుక్రవారం భువనగిరిలో బీఆర్ఎస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జిట్టా బాలకృష్ణారెడ్డి నివాసానికి రాగా.. ఆయనతో పాటు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, ఎస్సీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాసులు సన్మానించారు.

కొలువుదీరిన ప్రత్యేకాధికారులు

- 844 గ్రామ పంచాయతీలకు.329 క్లస్టర్లలో ప్రత్యేకాధికారులు
- నేడు పంచాయతీ రాజ్ మంత్రితో విధివిధానా లపై వీడియో కాన్ఫరెన్స్
- 5 న జిల్లా స్థాయిలో స్పెషల్ ఆఫీసర్లకు శిక్షణ
- 29 గ్రామపంచాయతీలకు 13 మంది ప్రత్యేకాధికారులు



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

గ్రామ పంచాయతీల కాలపరిమితి ముగియడంతో జిల్లాలో ఉన్న 844 గ్రామపంచాయతీలకు 329 క్లస్టర్లుగా విభజించి 329 మంది ప్రత్యేక అధికారులను నియమిస్తూ కలెక్టర్ హరి చందన దాసరి ఉత్తర్వులు జారీ చేయడంతో శుక్రవారం జిల్లాలో గ్రామపంచాయతీ పాలన సాధించేందుకు నూతనంగా అధికారులు బాధ్యతలు స్వీకరించి కొలువుదీరారు. ప్రత్యేకాధికారుల పాలన 2014 కంటే ముందు కాంగ్రెస్ పాలనలో వ్యవహరించిన పాలసీని పునరుద్ధరిస్తూ జిల్లాలో ఉన్న 84 4 గ్రామపంచాయతీలో గాను కేవలం 329 మంది ప్రత్యేకాధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మండల కేంద్రాలకుఉన్న మేజర్ గ్రామపంచాయతీకి పనిచేసే ప్రత్యేక అధికారికి కేవలం ఒకే గ్రామ పంచాయతీలో బాధ్యతలు నిర్వర్తించే విధంగా నిబంధనలు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీకి ఒక ప్రత్యేక అధికారి నియంవించారం. బీఆర్ఎస్ పాలనకు భిన్నంగా కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీలను క్లస్టర్‌గా ఏర్పాటుచేసి ప్రత్యేక అధికారుల పాలన సాగించేందుకు సమయాత్తమైంది.

నేడు పంచాయతీ రాజ్ మంత్రితో విధివిధానా లపై వీడియో కాన్ఫరెన్స్

గ్రామపంచాయతీ పాలకవర్గం కాల పరిమితి ముగియడంతో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక అధికారుల పాలన విధివిధానాలను తెలియజేసేందుకు నేడు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి కమిషనర్ రాష్ట్రంలో ఉన్న ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించే విధంగా సిద్ధం చేశారు. 11 గంటలకు వీడియో కాన్ఫరెన్స్‌లో పాలకవర్గం లేని లోటును ఏ విధంగా భర్తీ చేస్తూ గ్రామాల్లో మౌలిక వసతుల్ని ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టేందుకు ఈ సమావేశం కీలకంగా మారనుంది.

5న జిల్లా స్థాయిలో స్పెషల్ ఆఫీసర్లకు శిక్షణ

నల్లగొండ జిల్లాలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన 329మంది. క్లస్టర్ స్పెషల్ ఆఫీసర్లకు ఈనెల5న జిల్లా కలెక్టర్ కార్యాలయం లో గల ఉదాదిత్య భవన్ లో జిల్లా కలెక్టర్ సారథ్యంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించే విధంగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు.

29 గ్రామపంచాయతీలకు 13 మంది ప్రత్యేక అధికారులు

మండలంలో నార్కట్ పల్లి, అమ్మనబోలు గ్రామ పంచయతీలకుఒక్కొక్క అధికారిని నియమించారు. మండల స్థాయి అధికారులకు రెండు నుంచి మూడు గ్రామపంచాయతీల బాధ్యతలు అప్పగించారు. నార్కట్ పల్లి సత్యనారాయణ ఎం పి ఓ, చెరువుగట్టు ,చిన్న నారాయణపురం, కొండపాక గూడెం ఎంపీడీవో జి యాదగిరి గౌడ్, బ్రాహ్మణ వెల్లంల, చౌడంపల్లి డిప్యూటీ తహసీల్దార్ అజాం ఖాన్, ఎల్లారెడ్డిగూడెం, దాసరిగూడెం, షేర్బావి గూడెం పద్మా తహసీల్దార్, తొండ్లై యి, జువ్వి గూడెం ప్రదీప్ కుమార్, పర్యవేక్షకులు ఎంపీడీవో ఆఫీస్. నెమ్మాని, మాండ్ర ఇందిరా సర్వేర్ తాసిల్దార్ కార్యాలయం. చిన్న తుమ్మలగూడెం, చిప్పలపల్లి, సుజాత, పశువైద్యశాల సిబ్బంది, అక్కెనపల్లి, బాజ కుంట, ఆంజనేయులు ఇరిగేషన్ ఇంజనీర్, అమ్మనబోలు ఎడవల్లి గిరి ప్రసాద్ మండల వ్యవసాయ అధికారి, పల్లె పహాడ్ బండల్ పహాడ్ అరుణ్ కుమార్ ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్. గోపాలయా పల్లి, ఏనుగుల దోరీ రమాదేవి ఇరిగేషన్ ఇంజనీర్, షాపల్లి, నక్కలపల్లి జోత్స్న పశు వైద్యాధికారి అమ్మనబోలుకు నియమించారు.

కార్మికుల హక్కుల కోసం పోరాడేది సీఐటీయూ మాత్రమే

- సీఐటీయూ అనుబంధయూనియన్‌లో 100 మంది చేరిక



నవతెలంగాణ-సూర్యాపేట

దేశవ్యాప్తంగా అన్ని రంగాల కార్మికుల హక్కుల కోసం పోరాడేది సీఐటీయూ మాత్రమేనని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నెమ్మాది వెంకటేశ్వర్లు తెలిపారు.శుక్రవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో టీఆర్ఎస్‌కేవీ అనుబంధ మున్సిపల్ జిల్లా అధ్యక్షుడు జెల్లీ కృష్ణ ఆధ్వర్యంలో మున్సిపల్ పర్మినెంట్, అవుట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులు సుమారు 100మంది ఆ సంఘానికి రాజీనామా చేసి సీఐటీయూ అనుబంధ యూనియన్ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్‌లో చేరారు.ఈ సందర్భంగా వారిని సంఘంలోకి నెమ్మాది ఆహ్వానించి మాట్లాడారు.మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ కోసం సంఘం పెట్టి జీతాలు పెంచుకున్న చరిత్ర ఒక్క సీఐటీయూకు మాత్రమే ఉందని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్‌కార్మికుల హక్కుల కోసం సీఐటీయూ పోరాడి అనేక జీవోలు సాధించుకుందన్నారు.అధికారంలోకి వచ్చిన పార్టీలు కార్మికులను మధ్య పెట్టి పోటి సంఘాలూ పెట్టించి పోరాడకుండా , ప్రశ్నించ కుండ వారికి పార్టీల కండువాలు కప్పి కూర్చోపెట్టుకున్నాయన్నారు.సూర్యాపేట మున్సిపాలిటీలో ఏండ్ల తరబడి పని చేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయకుండా దాట వేస్తున్నారని విమర్శించారు.పదేండ్లకుపైబడి పని చేస్తున్న కార్మికులకు ప్రమాదాలు జరిగినప్పుడు వారిని ప్రభుత్వపరంగా వైద్యం అందించక పోగా ఉద్యోగాల నుండి తొలగించడం దుర్మార్గమన్నారు. అదేవిధంగా పీఎఫ్, సక్రమంగా అమలు జరగడం లేదన్నారు.సీనియారిటీని బట్టి అర్హత ఉన్న వారిని కాదని బయట నుండి వచ్చిన వారికి డైరెక్ట్‌గా జవాన్ పోస్టులు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక నిధులు కేటాయించక పోవడం అన్యాయమన్నారు.నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ప్రతి కార్మికునికి ఇంటిస్థలంతో పాటూ ఇంటి నిర్మాణానికి రూ.10లక్షలు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. సంవత్సరానికి రెండు జతల బట్టలు, చెప్పులు, పని ముట్లు, కొబ్బరి నూనె, ప్రమాదం జరిగితే వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఓగోటి దశరథ అధ్యక్షత వహించగా సీఐటీయూలో చేరిన వారిలో పరుశరాం, సైదులు, బొమ్మిడి పరుశరాములు, వెంకన్న, నాగరాజ్‌తో పాటు బండారు మురళి, లక్కపాక శివ, శివ సమార్, బాబు, అంజయ్య, సాయి, గణేష్ వున్నారు.

వ్యవసాయకార్మికుల సంక్షేమాన్ని విస్మరించిన కేంద్ర బడ్జెట్

నవతెలంగాణ-సూర్యాపేట

గ్రామీణ వ్యవసాయకార్మికుల సంక్షేమాన్ని కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని, గ్రామీణ వ్యవసాయ కార్మికులకు బడ్జెట్ కేటాయింపులో చవతి తల్లి ప్రేమ చూపించిందని తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం జిల్లాఅధ్యక్షులు ములకలపల్లి రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు విమర్శించారు.శుక్రవారం ఆ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా స్థానిక నల్లాలబావి సెంటర్‌లో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బడ్జెట్‌పత్రాలను దహనం చేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల సంక్షేమం కోసం సమగ్ర చట్టాన్ని పార్లమెంట్‌లో తీసుకురావాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పనులను పట్టణ ప్రాంతాల విస్తరణకు వందరోజుల పనిని రెండు వందల రోజులకు పెంచి రోజు కూలి రూ.600 ఇవ్వడం కోసం అదనపు నిధులను కేటాయించాలని కోరుతున్న డిమాండ్‌ను ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ పట్టించుకోకపోవడం ఆందోళన కలిగిస్తుందన్నారు.పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలకు రాయితీలను ప్రతిపాదించిన సీతారామన్ రైతులకు పేదల పెన్షన్లు, రేషన్‌షాపుల కిచ్చి సబ్సిడీ ఆహారధాన్యాలను తగ్గించడం సిగ్గుచేటని విమర్శించారు.పెరుగుతున్న ధరలను నియంత్రణ చేయకుండా పెరిగే ధరలకు అనుగుణంగా కనీస వేతనాలను రివైజ్ చేసి పెంచకుండా ఏ విధంగా ఆర్థిక సామాజిక అసమానతలను రూపుమాపుతారో వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.వలసకార్మికుల నియంత్ర ఉచిత విద్యవైద్యం మెరుగుపర్చడానికి మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వ ఇంటర్, డిగ్రీ కళాశాల విద్యార్థులకు విస్తరింపజేయాలనే ప్రతిపాదనను ఆర్థిక శాఖ మంత్రి పట్టించుకోకపోవడంలో అర్థం లేదన్నారు. ప్రైవేటు విద్యా, ఉపాధి రంగాలలో రాజ్యాంగబద్ధ రిజర్వేషన్లు అమలు చేయకుండా సామాజిక అసమానతలను ఆర్థికస్మానితులను ఏవిధంగా తగ్గించడానికి అవకాశం ఉందో దేశ ప్రజలకు వివరణ ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ



కార్యదర్శిపులుసు సత్యం, కేవీపీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి కోట గోపి, చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ ఎల్గూరి గోవింద్, పట్నం డెవలప్‌మెంట్ జిల్లా కన్వీనర్ జె.నర్సింహారావు, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ధనియాకుల శ్రీకాంత్, వ్యవసాయకార్మిక సంఘం మాజీ జిల్లా నాయకులు చిన్నపంగ నర్సయ్య ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ జహంగీర్,సీఐటీయూ పట్టణ కన్వీనర్ మామిడి సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయరంగాన్ని కార్పొరేట్లకు కట్టబెడుతున్న కేంద్ర బడ్జెట్

- నేడు రాష్ట్రవ్యాప్త నిరసనలు
- రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం



నవతెలంగాణ-మునుగోడు

కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టే విధంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయించడం దారుణమని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024 ,25 కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి రూ.2,22,281 కోట్లు కేటాయించినట్లు ప్రకటించినప్పటికీ వాస్తవంగా కేటాయించింది రూ.1,17,528.79 కోట్లు మాత్రమే అని ఆరోపించారు. వ్యవసాయరంగాభివృద్ధికి నిధులు, మౌలిక వసతులు కల్పిస్తున్నామని ఆర్థిక మంత్రి పదే పదే బడ్జెట్ ఉపన్యాసంలో చెప్పినా వాస్తవ బడ్జెట్‌లో అందుకు సంబంధించిన కేటాయింపులు చేయకపోగా కార్పొరేట్లకు వ్యవసాయరంగాన్ని కట్టబెట్టేందుకు పూనుకున్నదని పేర్కొన్నారు. రైతందానికి కేంద్ర బడ్జెట్ కేటాయింపునకు నిరసనగా ఈ నెల 3 తేదీన న రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. పీఎం కిసాన్ నిధి కింద 11.8 కోట్ల మందికి సంవత్సరానికి రూ.6,000ల చొప్పున ఇస్తున్నట్లు బడ్జెట్‌లో చెప్పడం దారుణమన్నారు. దేశంలో 14.75 కోట్ల మంది రైతులు ఉండగా వాస్తవంగా కిసాన్ సమ్మాన్ పథకం రూ.8 కోట్ల మందికి మాత్రమే పంపిణీ జరుగుతున్నది. సన్న ,చిన్నకారు రైతులను నిర్లక్ష్యం చేయడం జరుగుతున్నదని తెలిపారు. .గతంలో ఉపసంహరించుకున్న 3 నల్ల చట్టాలను మరో కోణంలో అమలు జరపడాన్ని రైతు సంఘం తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. తక్షణమే రుణాల మాఫీతోపాటు కనీస మద్దతు ధరలను శాస్త్రీయంగా నిర్ణయించాలనిడిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మిర్యాల భరత్ , సహాయ కార్యదర్శి వరుకుప్పల ముత్యాలు మండల కమిటీ సభ్యులు శ్రీను , వేముల లింగస్వామి , యాట యాదయ్య , వడ్లమూడి హనుమయ్య , మేడి రాములు తదితరులు పాల్గొన్నారు.

' కుక్కడం కస్తూర్బా పాఠశాల ఎస్ఓ ను సస్పెండ్ చేయాలి'

నవతెలంగాణ-వేములపల్లి

మండలానికి చెందిన కుక్కడం కస్తూర్బా పాఠశాల ఎస్ఓ ను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు జగన్ నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో చేరిన విద్యార్థినులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని పేర్కొన్నారు. నాసిరకం మైన భోజనం పెడుతున్నారని,దీంతో అనారోగ్యం పాలవుతున్నారని పేర్కొన్నారు. ఎస్ఓ పై చర్యలు తీసుకోకుంటే జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్ట సంపత్, కార్తీక్ ,తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

రూ.50 వేల ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మాండ్ర గ్రామానికి చెందిన కోణం శ్రీశైలం కుటుంబానికి స్నేహితులు శుక్రవారం 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో 2005- 6 విద్యాసంవత్సరానికి చెందిన 10వ తరగతి విద్యార్థులు దొండ రమేష్, మేడి మహేష్, జేరిపోతుల ఉపేందర్, మిరియాల నరసింహ చెల్లేటి ఉపేందర్ పాల్గొన్నారు.



నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-శాలిగౌరారం

మండలకేంద్రంలో శుక్రవారంతహసీల్దార్ పాల్ సింగ్ నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలికితీయడంలో వాస్తవాలను ప్రజలకు తెలియపరిచేది నవ తెలంగాణ పేపర్ మాత్రమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో అబ్దుల్ సత్తార్, ఆర్ ఐ నవీన్,మండల కార్యదర్శి చలకాని మల్లయ్య సీనియర్ నాయకులు సిరిపంజి రాములు, మండల కమిటీ మక్కా బుచ్చి రాములు, భూమిరెడ్డి నాగార్జున రెడ్డి, వాన రాశి నారాయణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

'కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి'

నవతెలంగాణ-నకిరేకల్

ప్రధాని మోడీ 10 ఏళ్ల పరిపాలనలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు, గావ్‌చలో అభియాన్ జిల్లా కన్వీనర్ పల్సాటి వెంకటరెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం నకిరేకల్ పట్టణంలో నిర్వహించిన గావ్‌చలో బస్తీచలో అభియాన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి గ్రామంలో, ప్రతి బస్తీలో కేంద్ర పథకాలను ప్రజలకు వివరించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. మండల కన్వీనర్ చనగాని రాములు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు యానాల శ్రీనివాసరెడ్డి, మండల వెంకన్న, మాదూరి ప్రభాకర్ రావు, గునుగుంట్ల సాయన్న, బుడిగ సైదులు, పసునూరి సైదులు, కర్రె మురళి, నాగయ్య, బండమీది శ్రీకాంత్, దూదిమెట్ల లింగయ్య, వలిశెట్టి నాగరాజు, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమాచార లింకు యాడ్ చేసుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

విద్యుత్ వినియోగదారులు సమాచార లింకు యాడ్ చేసుకోవాలని విద్యుత్ శాఖ డీఈ వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం అయిన విలేకరులతో మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని కరెంట్ వినియోగదారులు తమ యొక్క కరెంటు మీటర్‌కు ఫోన్ నెంబర్ లింక్ చేసుకోవాలని సూచించారు. కరెంట్ బిల్లు ఎప్పటికప్పుడు మెసేజ్ వస్తుందని ఎప్పుడైనా విద్యుత్ సమస్య ఏర్పడినప్పుడు కరెంటు పోయేటప్పుడు ముందుగా సమాచారం అందుతుందని తెలిపారు. బిల్లు కట్టిన వెంటనే ఫోన్ కి మెసేజ్ వస్తుందన్నారు. ఫోన్ నెంబర్ లింక్ చేయదల్చుకున్నవారు మీ ఇంటికి మీటర్ రీడింగ్ చేయడానికి వచ్చిన విద్యుత్ ఉద్యోగులతో కరెంట్ మీటర్ సర్వీస్ నెంబర్, మీ పేరు, మీ సెల్ నెంబర్ వివరాలు తెలియజేయాలని కోరారు.

పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లుగా నియామకం

నవతెలంగాణ-చిలుకూరు

ప్రభుత్వ నియమ నిబంధనలు ప్రకారం మండలంలోని ఆయా గ్రామాలకు స్పెషల్ ఆఫీసర్ల నియామకం చేయడం జరిగిందని ఎంపీడీవో ఈదయ్య అన్నారు.శుక్రవారం మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.ఆచార్యగూడెం, చెన్నారిగూడెం గ్రామాలకు గ్రిడ్ ఏఈ సిద్ధార్థ, ఆర్లగూడెం, రామచంద్రనగర్ గ్రామాలకు ఏవో శ్రీధర్ ,బేతవోలు,పోలేనిగూడెం గ్రామాలకు డిప్యూటీ తహసీల్దార్ కరుణశ్రీ నియమించినట్టు తెలిపారు.చిలుకూరు, సీతారాంపురం గ్రామాలకు ఎంపీడీవో ఈదయ్య, దూదియాతండా,జానకినగర్ తండాలకు ఏఈ పి.మానస, జెర్రిపోతులగూడెం, కొమ్మబండతండా గ్రామాలకు పంచాయతీ ఏఈ లక్ష్మారెడ్డి, కొండాపురం, మాధవగూడెం గ్రామాలకు ఎండి ఇబ్రహీంఎంపీఓ, శీత్లాతండా ,నారాయణపురం గ్రామాలకు ఏఈ నాగరాజు, రామాపురం గ్రామానికి వెటర్నరీ అసిస్టెంట్ డి.శ్రీనివాస్‌ను నియమించినట్టు తెలిపారు.

కార్మికులకు హెల్త్‌కార్డులు పంపిణీ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

అసంఘటిత రంగంలో పనిచేస్తున్న భవన నిర్మాణ కార్మికులకు ఆ సంఘటిత భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్.కె సైదా,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్,మాజీ డీసీసీ ఉపాధ్యక్షుడు శుక్రవారం స్థానిక టౌన్ హాల్‌లో సీఎస్సీ హెల్త్‌కార్డులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వినాయకరావు,సీఎస్సీ హెల్త్ కేర్ సిబ్బంది కార్మికులు పాల్గొన్నారు.

రామ్‌మురారికి బాలరత్న అంతర్జాతీయ పురస్కారం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న తూర్పాటి రామ్‌మురారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నవంబర్ 27వ తేదీన శ్రీ శ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ తెలుగు సాహిత్య కళాఉత్సవాలు వివిధ రంగస్థలకళా ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొని తిరుమలరాయ పాత్రను అద్భుతంగా ప్రదర్శించారు.అందుకుగాను బాలరత్న అంతర్జాతీయ అవార్డు పొందాడని ప్రధానోపాధ్యాయురాలు పరుచూరి జయవాణి శుక్రవారం తెలిపారు. తమ పాఠశాల విద్యార్థి అంతర్జాతీయ అవార్డు పొందడం తమకు ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్,వెంకటేశ్వర్లు, శ్రీదేవి, ప్రభాకర్ రావు, విజయలక్ష్మి, దీనారాణి, శైలజ, శేషగిరి, అన్వేష్, వసంతరావు,జనార్దన్‌రెడ్డి,రవీందర్‌రెడ్డి, అరుణ, రాణి, అశోక్, నాగేశ్వర్‌రావు, శ్రీకాంత్,శేఖర్, మున్ని తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌తోనే గ్రామాల సమగ్రాభివృద్ధి'

నవతెలంగాణ-పాలకవీడు



కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ ఎంపీపీ భూక్యా గోపాల్, కాంగ్రెస్ జిల్లా నాయకులు మోతిలాల్ అన్నారు. శుక్రవారం మండలంలోని గుడుగుంట్లపాలెం గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి జెడ్పీటీసీ మాలోతు బుజ్జి మోతిలాల్ నాయక్‌తో కలిసి శంకుస్థాపన చేసి మాట్లాడారు.జిల్లా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నల్లగొండ ఎంపీగా ఉన్నప్పుడు రూ.5 లక్షలు మంజూరుచేయగా నేడు పనులను ప్రారంభించామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దొంగల వెంకటయ్య, కాంగ్రెస్ జిల్లాప్రధాన కార్యదర్శి బైరెడ్డి జితేందర్‌రెడ్డి, మండల ప్రధానకార్యదర్శి సీమానాయక్, మండల యూత్ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, ఎంపీఓ దయాకర్, మాజీ సర్పంచులు బూశిపల్లి వెంకటరెడ్డి, నర్సిరెడ్డి, రామాంజరెడ్డి, నాయకులు భాస్కర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, కృష్ణ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

గీతా మందిర వార్షికోత్సవ కరపత్రం విడుదల

నవతెలంగాణ-నకిరేకల్

ఈనెల 18 నుంచి 20 తేది వరకు నకిరేకల్ పట్టణంలోని శ్రీమద్భగవద్గీత మందిరంలో నిర్వహించే 26వ మందిర వార్షికోత్సవాలు, శ్రీ భీష్మ ఏకాదశి మహోత్సవాల కరపత్రాలను శుక్రవారం మందిరంలో ఆవిష్కరించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం, శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ హాజరవుతారని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని మందిర కమిటీ సభ్యులు కోరారు. కార్యక్రమంలో పబ్బతి వెంకన్న, మంచుకొండ సోమయ్య, అనంతుల చంద్రయ్య, బొల్లం కృష్ణమూర్తి, కొత్తూరు వెంకటేశ్వర్‌రావు, వేమారపు నర్సమ్మ కొత్తూరు వెంకటేశ్వర్లు, వీర్లపాటి కౌసల్య జానయ్య పాల్గొన్నారు.

ఉపసర్పంచ్‌కు ప్రశంసల వెల్లువ

నవతెలంగాణ-రాజాపేట

రాజాపేట గ్రామపంచాయతీ ఉపసర్పంచిగా 5 సంవత్సరాల కాలం పాటు కొనసాగిన బెజుగం రాజేశ్వర్ గుప్తాను పలువురు అభినందిస్తూ ప్రశంసించారు. శుక్రవారం రాజాపేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి రేకులపల్లి భాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన పాలకవర్గం వీడ్కోలు అభినందన సమావేశంలో పాల్గొన్న పలువురు ఉపసర్పంచి బెజుగం రాజేశ్వర్‌ను ప్రశంసల్లో ముంచెత్తారు. అనేక సేవా, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతో పాటూ పాఠశాలల్లో తాగునీటి సమస్య పరిష్కారం పాఠశాలలో అభివృద్ధి పనులకు సహకారం అంగన్వాడి ప్రాథమిక పాఠశాలలో వికలాంగుల పాఠశాలల్లో పిల్లలకి ప్రోత్సాహకంగా బహుమతులు ఇవ్వడం లాంటి అనేక కార్యక్రమాలను బెజుగం రాజేశ్వర్ గుప్తా చేపట్టారని కొనియాడారు.

మట్టి అక్రమ తరలింపుపై కేసు నమోదు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

ఎర్రకుంట చెరువు కుంటలో చౌటుప్పల్ నుండి తంగడపల్లి రహదారి నుంచి కొందరు వ్యక్తులు మట్టిని అక్రమంగా తవ్వి తరలిస్తున్నారని చౌటుప్పల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఇరిగేషన్ అండ్ కాడ్ విభాగం పి దీపకు సమాచారం అందడంతో ఎర్రకుంట చెరువును పరిశీలించి పోలీస్ స్టేషన్లో శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఆమె పైన పేర్కొన్న ప్రదేశాన్ని సందర్శించింది మట్టినితవ్వి రవాణా చేసినట్లు గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి తెలిపారు.

స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

నవతెలంగాణ-రామన్నపేట

రాజ్యాంగంలోని 73వ ఆర్టికల్ ప్రకారం ప్రతి ఐదు సంవత్సరాల పదవి కాలం ముగియగానే వెంటనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని, ప్రత్యేక అధికారులను నియమించడం సరికాదని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కునూరు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే గ్రామాలలో అనేక సమస్యలు నెలకొన్నాయని, వేసవి కాలం అయినందున మంచినీటి కోసం ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారని, వెంటనే ఎన్నికలు నిర్వహించడం ద్వారా సర్పంచులు అందుబాటులో ఉంటారన్నారు. స్థానిక సంస్థలో జనాభా లెక్కల ప్రకారం బీసీలకు 34శాతం రిజర్వేషన్ కల్పించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

విద్యార్థులు చదువులో రాణించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి



నవతెలంగాణ-భువనగిరిరూరల్

చదువు పైన ధ్యాస కేంద్రీకరించి వృద్ధిలోనికి రావాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి విద్యార్థులకు సూచించారు. శుక్రవారం రాత్రి ఆయన భువనగిరి పట్టణంలోని షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహాన్ని సందర్శించి వసతులను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి వారి చదువు విషయాలను అడిగి తెలుసుకున్నారు. చదువుపైనే ధ్యాస ఉంచాలని, అలాగే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని పాల్గొనాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఒకటే జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి అధికారి జైపాల్ రెడ్డి వెంట ఉన్నారు.

ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండల పరిధిలోని వెంకటాపురం మాజీ సర్పంచ్ కొత్త వెంకటేశం ఆధ్వర్యంలో ఇటీవల నూతనంగా వలిగొండ ఎస్సైగా భాద్యతలు స్వీకరించిన మహేందర్‌లాల్‌ను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బరిశెట్టి వెంకటేశం, నాయకులు జక్కల శ్రీశైలం, మెడబోయిన మల్లేశం, పోషబోయిన బొందయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటు నమోదు తేదీని పొడిగించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

నల్గొండ,ఖమ్మం,వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు తేదీని ఈ నెల6నుంచి ఈ నెల చివరి వరకు పొడిగించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ హైదరాబాద్ లోని బీఆర్‌కే భవనంలో చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ వికాస్ రాజ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఓటు వేసిన పాత ఓటర్లను కూడా ఓటు నమోదు చేసుకోవాలని పేర్కొనడంతో వారుదరఖాస్తు కు ఆసక్తి చూపడం లేదని అన్నారు.పాత ఓటర్లను యధావిధిగా ఉంచి కొత్తవారు మాత్రమే నమోదు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు జి.రవి ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శనివారం | ఫిబ్రవరి 03, 2024 | www.navatelangana.com

దళితబంధు నిధులు విడుదల చేయాలని వినతి

నవతెలంగాణ-తుంగతుర్తి

గత ప్రభుత్వంలో మంజూరు అయిన దళితబంధు నిధులను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే విడుదల చేసి పేద దళిత కుటుంబాలను ఆదుకోవాలని తుంగతుర్తి నియోజకవర్గ దళితబంధు లబ్దిదారులకు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం దళితబంధు లబ్దిదారుల సాధన సమితి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మందుల సామేలును అడ్డగూడూరు మండ కేంద్రంలో కలిసి వినతిపత్రం అందజేశారు.స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ సంబంధిత మంత్రిత్వ శాఖ మంత్రితో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లా మంత్రుల ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.వినతిపత్రం అందజేసిన వారిలో వారిలో కొండగడుపుల ఎల్లయ్య, ఆకారపు సైదులు, మల్లెపాక రాములు, పోలేపాక సోమయ్య, వీరయ్య, పరశురాములు, మీసాల సోమయ్య, చంటి, పాల్వాయి వెంకన్న, మద్దెల వీరయ్య, పరమేష్, సాయికిరణ్, వెంకటేష్, బొంకురి సైదులు, నాగయ్య, నరసయ్య, వెంకన్న, లబ్దిదారులు ఉన్నారు.

రైల్వే అండర్ పాస్ నిర్మాణం ఆపాలని వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ మండలం చిల్లాపురానికి పోయేదారిలో భగ్య గోప సముద్రం తండా వద్ద తలపెట్టిన రైల్వే అండర్ పాస్‌ను నిర్మాణం ఆపాలని కోరుతూ గ్రామస్తులు శుక్రవారం ఆర్డీఓ చెన్నయ్య కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు రవినాయక్, ట్యాంక్ తండా సర్పంచ్ రామచంద్రు, మాట్లాడుతూ అక్కడ అండర్ పాస్ నిర్మించడం వల్ల వ్యవసాయ పనులకు సంబంధించి వరి ట్రాక్టర్లు, కోత మిషన్లు, గడ్డి లోడ్లు, స్కూల్ బస్సు లకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుందన్నారు. వర్షాకాలం వస్తే అందులో నీరు చేరి రాకపోకలకు ఆటంకాలు ఏర్పడుతాయాని పేర్కొన్నారు.

పేద ప్రజలను విస్మరించిన కేంద్ర బడ్జెట్

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ-భువనగిరి

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ పేద, మధ్యతరగతి ప్రజలకు మేలు చేసేదిగా లేదని, పేద ప్రజలను పూర్తిగా విస్మరించిందని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు. శుక్రవారం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా జనరల్ బాడీ సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ ఆశాజనకంగా లేదని పూర్తిగా రాష్ట్రాల అభివృద్ధిని విస్మరించి బడా కార్పొరేట్ శక్తులకే ఊడిగం చేసే విధంగా బడ్జెట్ ఉందని వారు అన్నారు. విద్య వైద్య రంగాన్ని ఉపాధి



అవకాశాలను పూర్తిగా విస్మరించి బడ్జెట్ పెట్టారన్నారు. పేద ప్రజలకు, కార్మిక వర్గానికి, మహిళలకు, విద్యార్థి యువజనలకు ఆమడ దూరంలో కేంద్ర బడ్జెట్ ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ మహానగరానికి ఆమడ దూరంలో ఉన్న భువనగిరి జిల్లా కేంద్రానికి నాలుగు లైన్ల రైల్వే లైన్, మెట్రోకు సరిపడా వరాలు ఇవ్వకపోవడం, దాదాపు నాలుగు జిల్లాలకు వైద్య సదుపాయం కల్పించే ఎయిమ్స్‌కు అధిక నిధులు కేటాయించకపోవడం పేద ప్రజల వైద్యం పట్ల బిజెపి ప్రభుత్వ చిత్తశుద్ధి కనిపిస్తుందని వారు అన్నారు. వీరితోపాటు సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరు బాలరాజు, కల్లూరి మల్లేశం, దోనూరు నర్సిరెడ్డి, దాసరి పాండు, మేక అశోక్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మాయ కృష్ణ, బొల్లు యాదగిరి, ఎండి పాషా, పగిళ్ల లింగారెడ్డి, బబ్బులు పోశెట్టి, బొడ్డుపల్లి వెంకటేష్, గుంటూజు శ్రీనివాసాచారి, గుండు వెంకటనర్సు, గంగాదేవి సైదులు, బండారు నరసింహ, దోడ యాదిరెడ్డి, మద్దేపురం రాజు, బోలగాని జయరాములు, గడ్డం వెంకటేష్, ఎంఏ ఇక్బాల్, మండల కార్యదర్శులు దూపటి వెంకటేష్, పోతరాజు జహంగీర్, రేఖల శ్రీశైలం పాల్గొన్నారు.

ప్రజల సౌలభ్యం కోసం ఫంక్షన్‌హాళ్లు ఉపయోగపడాలి

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



నవతెలంగాణ-భువనగిరి

ప్రజల యొక్క, అవసరాలకు శుభకార్యాలకు పంక్షన్ హల్ లు అందుబాటులో ఉండి ఉపయోగపడాలని ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య అన్నారు. శుక్రవారం భువనగిరి మండలం రాయగిరి శివారులోని జీ పీ ఆర్ గార్డెన్ (పంక్షన్ హాల్)ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. పంక్షన్ హల్ లు సామాన్యులకు అందుబాటు ధరలో ఉండి, ఉత్తమ సేవలందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపిపి నరాల నిర్మల వెంకటస్వామి, ఆత్మకూరు ఎంపిపి తండ మంగమ్మ శ్రీశైలం, యాదగిరిగుట్ట కౌన్సిలర్ ముఖ్యర్ల మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు యాస లక్ష్మారెడ్డి , చిక్కుల వెంకటేష్, ఎడ్ల శ్రీను, కోట పెద్ద స్వామి, నుచ్చు నాగయ్య , ఆత్మకూరు మాజీ సర్పంచ్ నగేష్, మాజీ ఉపసర్పంచ్ నవ్య జీ పీ ఆర్ పంక్షన్ హాల్ యాజమాన్యం సి.ఎచ్.తిరుమల్ రెడ్డి, సంగారెడ్డి, బోయిని శ్రీనివాస్, ఎన్ .ఎస్ .రెడ్డి, సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్, నరేందర్, గడ్డమీది మల్లేష్, బోయిని మల్లేష్ పాల్గొన్నారు.

చైర్మెన్ ఫలితంపై హైకోర్టు స్టే

- రాయినిగూడెం పీఏసీఎస్ చైర్మెన్‌పై అవిశ్వాసంపై హైడ్రామా
- వైస్‌చైర్మెన్ నెగ్గిన అవిశ్వాసం

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలంలోని రాయినిగూడెం ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ పెట్టిన అవిశ్వాస తీర్మానంపై వెలువడే పలితాన్ని ప్రకటించవద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసినట్లు ఎన్నికల అధికారి శ్రీధర్ తెలిపారు.శుక్రవారం రాయినిగూడెం పీఏసీఎస్‌చైర్మెన్‌పై పెట్టిన అవిశ్వాసంపై సమావేశం నిర్వహించారు.సమావేశం పూర్తయ్యే సమయానికి హైకోర్టు స్టే ఆర్డర్ కాపీ అందింది. దీంతో సంబంధిత పలితాన్ని ప్రకటించకుండ సంబంధిత అధికారులు వాయిదా వేశారు.చైర్మెన్ ఆవిశ్వాసానికి సంబంధించిన పలితాన్ని వెల్లడించకుండా, వైస్‌చైర్మెన్‌పై అవిశ్వాసంపై నెగ్గిన విషయాన్ని ప్రకటించారు. హైకోర్టు ఆదేశాల మేరకు తీసుకున్న నిర్ణయాన్ని అధికారులు కార్యాలయం నోటీస్ బోర్డులో పెట్టారు.

కాంగ్రెస్ శ్రేణుల హడావడి

రాయినిగూడెం పీఏసీఎస్‌చైర్మెన్ ఆవిశ్వాసం పై ప్రకటించిన విషయం విధితమే.సహకార సంఘం పరిధిలో 13 మంది డైరెక్టర్లు ఉండగా ఒకరు చనిపోయారు. ఉన్న 12మంది డైరక్టర్లలో అవిశ్వాసంపై తీర్మానం ప్రవేశపెట్టే సమావేశానికి 9మంది డైరెక్టర్లు పాల్గొన్నారు.రాయినిగూడెం సహకార సంఘం కార్యాలయం కీతవారిగూడెంలో ఉంది.దీంతో కీతవారిగూడెంలో ఉన్న సహకారసంఘం కార్యాలయం వద్దకు పెద్ద ఎత్తున కాంగ్రెస్‌కు చెందిన నాయకులు, కార్యకర్తలు చేరుకున్నారు.సుమారు 20రోజులకు పైగా క్యాంపులో ఉన్న పీఏసీఎస్ డైరెక్టర్లంతా సమావేశానికి హాజరుకావడంతో అంతా సజావుగా జరుగుతుందని భావించిన కాంగ్రెస్ శ్రేణులకు ఇంకా కొద్దిసేపట్‌లో పలితం వెలువడుతుందనే సమయంలో హైకోర్డు ఆదేశాలకు సంబంధించిన సమాచారం అందడంతో సంబంధిత అధికారులు చైర్మెన్‌కు సంబంధించిన పలితాన్ని ప్రకటించకుండా వాయిదా వేశారు. ఈనెల 5వతేది. అనంతరం పలితం వెలువడుతుందని తెలిపారు.

ఎన్నికల హామీలను నిలబెట్టుకోలేని కాంగ్రెస్

- మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-దేవరకొండ

ఎన్నికల హామీలను నిలబెట్టుకోలేని కాంగ్రెస్‌ను ప్రజలు గమనిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే , బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక సాయి రమ్య ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ బి ఆర్ఎస్ కార్యకర్తల విస్తృత సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.అధికారంలోకి వచ్చిన వెంటనే 2 లక్షల రైతు రుణమాఫీ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు.వృద్ధులకు, వికలాంగులకు ఫించన్ 4 వేలకు పెంచలేదని, 2వేల ఫింఛన్‌ను కూడా సమయానికి ఇవ్వడం లేదన్నారు.ఎన్నికల హామీలను తప్పించుకోవడానికి అసలు అప్పును రెట్టింపు చేసి గ్లోబల్ ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.నర్సింగ్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం, కాంగ్రెస్ అపాయింట్‌మెంట్ మాత్రమే కాంగ్రెస్ ఇచ్చిందన్నారు. ఈ నెల 1న గ్రూప్ 1 నోటిఫికేషన్ ఎందుకివ్వలేదో జవాబు చెప్పాలన్నారు .రైతుబంధు, పింఛన్, రుణమాఫీ, కరెంట్, ఉద్యోగాలు, వడ్లకు బోనస్.... అన్ని హామీలను కాంగ్రెస్ అమలు చేయడం లేదన్నారు. ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు మాధవరం సునీత జనార్దన్ రావు ,వంగాల ప్రతాపరెడ్డి, చింతపలి జెడ్పీటీసీ కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి , టీవీఎన్ రెడ్డి, గాజుల ఆంజనేయులు , తిరుపతయ్య ,పేర్వాల జంగారెడ్డి ,రాజినేని వెంకటేశ్వరరావు, నాగార్జున్ రెడ్డి ,హనుమంతు వెంకటేష్ గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

ఫిక్స్‌డ్‌పే కార్మికులను పర్మినెంట్ చేయాలి

నవతెలంగాణ- నల్లగొండ టౌన్



ప్రస్తుతం పని చేస్తున్న కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ ఎన్ఎమ్ఆర్ ఫిక్స్‌డ్ పే కార్మికులను పర్మినెంట్ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుండి ప్రతినెలా వేతనాలు చెల్లించాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ టౌన్ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎండి.సలీం , సీఐటీయూ టౌన్ కన్వీనర్ దండెంపల్లి సత్తయ్య కోరారు. శుక్రవారం నల్గొండ మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ కు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నలగొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16 దేశవ్యాప్త సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ 11వ పిఆర్సి చైర్మన్ సిఫారసుల చేసిన వేతనాలు జీవో నెంబర్ 60 ప్రకారం 19,000 ,22,500 ,31,000 కేటగిరీల వారిగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్ల సంజీవ, పందుల లింగయ్య, యాస్రం పాండు, జీడిమెట్ల నరసింహ, కత్తుల సావిత్రమ్మ చిక్కుల రాములు, కత్తుల శివాజీ పాల్గొన్నారు.

ఎస్సైకి సన్మానం

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణగౌడ్‌ను కాంగ్రెస్ మండలఅధ్యక్షులు ఎలిసోజు నరేష్ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జెమ్మిలాల్, కాంగ్రెస్ జిల్లా నాయకులు రాపాక సోమేశ్, 4 వార్డ్ కౌన్సిలర్ బత్తుల శ్రీను, మాజీ వైస్ఎంపీపీ సుంకర్ జనార్దన్,రాము గౌడ్, మూల రవీందర్ రెడ్డి, ఒకటో వార్డు కౌన్సిలర్ భాస్కర్, మాజీ ఎంపీటీసీ దుప్పెల్లి అబ్బాస్, తొండ కాంగ్రెస్ నాయకులు నాగరాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాంసపెల్లి మోహన్, సలీం, కృష్ణనాయక్, వీరునాయక్, నాల్గో వార్డు నాయకులు తోట ఉపేందర్, షేక్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను లక్ష్యసాధన దిశగా నడిపించే బాధ్యత ఉపాధ్యాయులదే

నవతెలంగాణ-తిరుమలగిరి

విద్యార్థులను లక్ష్యసాధన దిశగా నడిపించే బాధ్యత ఉపాధ్యాయులదేనని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శుక్రవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని మహాత్మాజ్యోతిరావుపూలే బాలుర గురుకుల పాఠశాలలో జరుగుచున్న వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులు విద్యాదశ నుంచే క్రమశిక్షణతో ఉండాలని, అప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందుకోవడానికి అర్హత సాధిస్తారన్నారు. ముఖ్యంగా వార్షిక పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో 10వ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి ఎలాంటి ఒత్తిడి భయం లేకుండా ఆసక్తితో పట్టుదలతో కష్టపడి చదివి ఉత్తమ గ్రేడ్ పాయింట్ సాధించాలని, పాఠశాలకు, విద్య నేర్పిన గురువులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలనిఅన్నారు.అదేవిధంగా విద్యార్థులను లక్ష్యసాధన దిశగా నడిపించే బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథి డీఎస్పీ నాగభూషణంతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

శివశంభో సినిమా చిత్రీకరణ

నవతెలంగాణ-నల్గొండటౌన్

శివ భక్తి నేపథ్యంలో వర్ధిని, క్రిష్ నాయికా నాయకులుగా రూపొందుతున్న భక్తిరస ప్రధాన చిత్రం శివశంభో శుక్రవారం నల్లగొండ పరిసరాలలో చిత్రీకరించారు. నర్సింగ్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం షెడ్యూల్‌ను పానగల్ పరిసర ప్రాంతాలలో పచ్చల సోమేశ్వరాలయ పరిసర ప్రాంతాలలో రూపొందించారు. అనంత క్రియేషన్స్ బ్యానర్ పై బొజ్జ రాజగోపాల్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రముఖ సాహితీ వేత్త దోరవేటి మాటలు, పాటలు, సంగీతం అందించారు. కెమెరామెన్ అశోక్, ఎడిటర్ భాస్కర్ నటులు బేబీ రిషిత, మహమ్మద్ భాషా, శ్రీ కుమారి, రాజమల్లు తదితరులు నటిస్తున్న ఈ చిత్రం శివరాత్రి రోజు విడుదల చేయనున్నట్లు దర్శకుడు నర్సింగ్ తెలిపారు



గ్రామాలభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-అడ్డగూడూరు

గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ అన్నారు. అడ్డ గూడూరు మండల కేంద్రంలో శు క్రవారం పలు అభివృద్ధి పథకాలలో భాగంగా మంగమ్మ గూడెం గురుకుల పాఠశాలలో అదునపు స్నానపు గదులను ప్రారంభించి, విద్యార్థుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే మందుల సామేలు అనంతరం అడ్డగూడూరు మండల కేంద్రంలో ఎమ్మార్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నుండి తుంగతుర్తి ఎమ్మెల్యేగా మందుల సామేలు అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా విజయోత్సవ సభ నిర్వహించడం జరిగింది, అనంతరం ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడారు. అనంతరం అడ్డగూడూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు బాలెంల విద్యాసాగర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీ ఎత్తున చేరారు, ఈ సందర్భంగా వారిని పార్టీలోకి ఆహ్వానించి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పారు, ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, టిపిసిసి రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షుడు పూల పెల్లి సోమిరెడ్డి, ఎంపీటీసీ భారతమ్మ , కాంగ్రెస్ నాయకులు పాండు, రమేష్, నాగరాజు, మల్లేష్, సైదులు, సందీప్ రెడ్డి,మత్స్యగిరి, నవీన్, పవన్, వెంకటేష్, నరేష్,వెంకన్న, మహేందర్, సురేష్ , జనార్దన్, సింహాద్రి, సూర్య వీరలక్ష్మి , సునీత, భూమమ్మ, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు కాంగ్రెస్ నాయకులు మహిళ నాయకురాళ్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



పట్టభద్రుల ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలని కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ శు క్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ ఖమ్మం నల్గొండ గ్రాడ్యుయేట్ల నియోజక వర్గం ఓటరు జాబితాలో పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోనుటకు షెడ్యూల్ జారీ చేయడం జరిగిందని తెలిపారు. అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు కొరకు నిర్ణిత నమూనా ఫారం 18 లో ఆన్లైన్ అలాగే ఆఫ్ లైన్ ద్వారా చేసుకున్న దరఖాస్తులను ఈ నెల 24 నాటికి ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ జరుగునని పేర్కొన్నారు.జిల్లాలో ముసాయిదా ఓటరు జాబితా పై 24 నుండి మార్చి 14 వరకు క్లయిమ్స్, అభ్యంతరాలకు స్వీకరించబడి తదుపరి మార్చి 29 నాటికి అభ్యంతరాల పరిష్కారం గురించి తదుపరి తేదీ ఏప్రిల్ 4 నాటికి తుది ఓటరు జాబితా ప్రచురణ చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకొనుటలు ఈనెల 6 చివరి తెదీ ఆయినందున ఫారం 18 ను దరఖాస్తు చేసుకోవాలన్నారు.సంబంధిత ఆర్డీఓ కార్యాలయాలు, తహసీల్దార్లు, అసిస్టెంట్ ఎలెక్ట్రోల్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లోనూ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

బాధ్యతలు స్వీకరించిన ప్రత్యేకాధికారులు

- గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారులకు బాధ్యతలు
- మేజర్ పంచాయతీలకు గెజిటెడ్ అధికారుల నియామకం

నవతెలంగాణ-పెద్దవూర

సర్పంచుల పాలన జనవరి 30 తో ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలనకు శ్రీకారం చుట్టారు. ఇందుకు గాను పెదవూర మండలంలో 26 గ్రామ పంచాయతీలకు గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారులు,మండల పరిషత్, పంచాయతీరాజ్, రెవెన్యూ, ఇరిగేషన్, ఉపాధి హామీ, వ్యవసాయ, మిషన్ భగీరథ,శాఖల్లో పనిచేస్తున్న అధికారులను నియమించారు.అయితే మేజర్ గ్రామ పంచాయతీల్లో గెజిటెడ్ అధికారులైన ఎంపీడీవోలు, తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్ లు, ఎంపీ ఓలు, మండల వ్యవసాయ అధికారులు,పంచాయతీరాజ్, ఇరిగేషన్, మిషన్ భగీరథ ఏఈలు, ప్రత్యేక అధికారులుగా నియమితులయ్యారు. కాగా చిన్న గ్రామపంచాయతీల్లో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, సర్వేయర్లు, ఉపాధి హామీ, ఐకేపీ, ఏఈవోలు, తదితర శాఖల ఉద్యోగులు ప్రత్యేక అధికారులుగా నియమితులయ్యారు. వీరు సర్పంచుల స్థానాల్లో ప్రత్యేక అధికారులుగా విధులు నిర్వహిస్తున్నారు.మండలం లో మొత్తం 26 పంచాయతీ లకు గాను 9 సెక్టార్లు గా విభజన చేసి 9 మంది ప్రత్యేక అధికారులను ఏర్పాటుచేశారు. సెక్టార్ 1.బట్టుగూడెం, పెద్దవూర, పినవూర పంచాయతీ లకు ఎంపిఓ కూన్ రెడ్డి విజయకుమారి, సెక్టార్ 2.బసిరెడ్డిపల్లి,గర్నెకుంట, వెల్మగూడెం పంచాయతీ లకు ఎంపీడీఓ లక్ష్మి, సెక్టార్ 3.పోతునూరు, పులిచర్ల పంచాయతీలకు తహసీల్దార్ సరోజ పావని, సెక్టార్ 4.తుంగతుర్తి, పొట్టేవానితాండ,నాయినవాని కుంటతాండా పంచాయతీ లకు ఏఈ రామకృష్ణ, సెక్టార్ 5. లింగంపల్లి,తెప్పమడుగు,చింతపల్లి పంచాయతీలకు సూపరిండెంట్ హఫీజ్ ఖాన్, సెక్టార్ 6.కుంకుడుచెట్టు తండా, నీమానాయక్ తండ పంచాయతీ లకు ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ దీక్షిత్‌కుమార్, సెక్టార్ 7.జయరాం తండా పర్వేదుల, పాల్తీ తండా పంచాయతీ లకు మల్లయ్య, సెక్టార్ 8.కోమటి కుంట తండ,ఉట్లపల్లి, గేమ్యానాయక్ తండపంచాయతీ లకు మండలం వ్యవసాయాధికారి సందీప్ రెడ్డి, సెక్టార్ 9 శిరసనగండ్ల, పెద్దగూడెం గ్రామ పంచాయతీ లకు ఎంఎస్ఓ సాలయ్య ను నియమించారు. వీరు శుక్రవారం నుంచి మండల ప్రత్యేక అధికారులగా బాధ్యతలు తీసుకున్నారు.

సమగ్రమైన చేనేత పాలసీ రూపొందించాలి

చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్

చేనేత జౌళిశాఖ మంత్రికి వినతి

నవతెలంగాణ-నల్లగొండటౌన్



చేనేత రక్షణ కోసం సమగ్రమైన చేనేత పాలసీ రూపొందించాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ డిమాండ్ చేశారు. ఆ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ పద్మశాలి భవన్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. అనంతరం అఖిలపక్ష నాయకులు తో కలిసి చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత సహకార సంఘాల్లో నిలువ ఉన్న మరియు కార్మికుల వద్ద ఉన్న చేనేత వస్త్రాలను ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల తరహాలో కొనుగోలు చేసి కార్మికులకు పని కల్పించాలన్నారు . చేనేత సహకార సంఘాల ఎన్నికలు జరిపించి టెస్కో పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర బడ్జెట్లో 1200 కోట్ల రూపాయలు నిధులు కేటాయించి వృత్తిరక్షణ వృత్తిదారుల సంక్షేమం కోసం ఖర్చు చేయాలని కోరారు చేనేత ముడి సరుకులు కేంద్ర ప్రభుత్వం వేసిన జీఎస్టీని రద్దు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిఫారసులు చేయాలని పేర్కొన్నారు. నేతన్న భీమాస్కీమ్‌లో వయోపరిమితినితొలగించి అందరికీ వర్తింపజేయాలని కోరారు.

చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల హామీ..

తెలంగాణ చేనేత కార్మిక సంఘం ఇచ్చిన కోరికలపై అధికారులు, చేనేత సంఘాల నాయకులతో జాయింట్ సమావేశాలు ఏర్పాటు చేసి సమగ్ర విచారణ జరిపి చేనేత వృత్తి రక్షణ వృత్తిదారుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారులు కూరపాటి రమేష్, అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి, కమతం మురళి, గర్దాస్ బాలయ్య, గడ్డం జగన్నాథం, కర్నాటి వెంకటేశం, కందగట్ల బిక్షపతి, పాసికంటి లక్ష్మినరసయ్య, గుర్రం నరసింహ తదితరులు పాల్గొన్నారు.

లెప్రసీ రహిత సమాజం నిర్మిద్దాం

- ఐఎంఏ నీలగిరి అధ్యక్షులు డాక్టర్ అనిత రాణి

నవతెలంగాణ- నల్గొండ టౌన్



లెప్రసీ రహిత సమాజం నిర్మిద్దామని ఐఎంఏ నీలగిరి అధ్యక్షులు డాక్టర్ అనితారాణి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని నీలగిరి ఐఎంఏ ఆధ్వర్యంలో లెప్రసీ హెల్త్ సెంటర్లో 100 ఐరన్ సిరప్‌లు, ట్యాబ్లెట్లు పంపిణీ చేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ పక్షోత్సవాలు ఈ నెల 13 వరకు జరుగుతాయని తెలిపారు. లెప్రసీ రహిత నల్లగొండగా చేయడంలో ఐఎంఏ నీలగిరి డాక్టర్లు భాగస్వాములుగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నీలగిరి ప్రధాన కార్యదర్శి డాక్టర్ రమేష్, ఉపాధ్యక్షులు డాక్టర్ రాజేశ్వరి, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ పుల్లారావు, లెప్రసీ హాస్పిటల్ సిస్టర్స్ అంబిక, సిసిలి,తదితరులు పాల్గొన్నారు.

భేటీ బచావో, భేటీ పడావో కార్యక్రమం

నవతెలంగాణ-పెద్దవూర



మండలంలోని రామన్నగూడెం తండా అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సూపర్ వైజర్ గౌసియా బేగం మాట్లాడుతూ చిన్నారులకు ఏదైనా ఆపద ఉంటే 1098,100 ,181 ఉచిత టోల్ ఫ్రీ నెంబర్‌ను ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పద్మ, ఆయమ్మ వెంకటమ్మనక్కల సైదిరెడ్డి, గుంటుక రామాంజి రెడ్డి గర్భినులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండలకేంద్రంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నుండి పదో తరగతి సోషల్ స్టడీస్‌లో టాలెంట్ టెస్ట్ సాంఘిక శాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో ఈనెల ఒకటవ తేదీన నిర్వహించారు.ఈ టెస్టులో మహాత్మా జ్యోతిబాఫూలే గురుకుల పాఠశాల ఆత్మకూరుఎస్ పాఠశాల నుండి ఎస్ చాణక్యరెడ్డి ప్రథమ స్థానంలో, ఎం.ప్రక్షాలు తృతీయస్థానంలో నిలిచారు. ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడా పోటీలు ద్వితీయస్థానం సాధించిన మా విద్యార్థులు అక్షయ్‌కుమార్, ఎం.చేతన్లను ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జెల్లా వెంకటేశ్వర్లు, పాఠశాల సిబ్బంది విద్యార్థులను అభినందించారు.



గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు స్వీకరణ

నవతెలంగాణ-అర్వపల్లి

గ్రామసర్పంచుల పదవికాలం ముగియడంతో మండలంలోని 17 గ్రామపంచాయతీలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులుగా బాధ్యతలను స్వీకరించారు. తహసీల్దార్ శ్రీనివాసులు అడివెంల, రామన్నగూడెం గ్రామా లకు, ఎంపీఓ సందీప్ కుమార్ అర్వపల్లి, జాజిరెడ్డిగూడెం గ్రామాలకు, పీఆర్ఏఈ అశోక్ వేల్పుచర్ల,బొల్లంపల్లి, ఎంఈఓ బాలునాయక్ కుంచమర్తి, ఉయ్యాలవాడ గ్రామాలకు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మహేష్ కాసర్లపాడు, పర్సాయపల్లి గ్రామాలకు నియమించారు.ఏఈఓ బి.శశి ధర్‌రెడ్డి తిమ్మాపురం, కోమటి పల్లి గ్రామాలకు, డాక్టర్ బి.అర్జున్ లోయపల్లి, నాణ్య తండా గ్రామాలకు, సీహెచ్ఓ చరణ్ కొమ్మాల, సూర్య నాయక్ తండా,కోడూరు జి.హరీష్ స్వరూప్‌ను నియమించారు.



తిరుమలగిరిలో..

తిరుమలగిరి: తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లను నియమించారు. మండలంలోని తాటిపాముల, మర్రికుంట తండా గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్‌గా తిరుమలగిరి ఎంపీడీవో ఉమేష్‌చారి, వెలిశాల, చింతలకుంటతండా గ్రామాలకు తహసీల్దార్ రమణారెడ్డి, తొండ, ఎంసీ తండా గ్రామాలకు ఎంపీఓ మారయ్య, రాజనాయక్‌తండా, కోట్యానాయక్‌తండాకు డిప్యూటీ తహసీల్దార్ జాన్ మొహ్మద్, కన్నారెడ్డి కుంటతండా, బండ్లపల్లి గ్రామాలకు పంచాయతీరాజ్ ఏఈ పి.రవికుమార్, సిద్ధిసముద్రం, గుండెపురి గ్రామాలకు మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, రాఘవపురం, జలాల్ పూరం గ్రామాలకు ఎంఈఓ శాంతయ్య, మామిడాల, కొక్యానాయక్‌తండా గ్రామాలకు వెటర్నరీ డాక్టర్ రజిత శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.

నూతనకల్: రాష్ట్రంలో గ్రామాల సర్పంచుల పదవీకాలం ముగియడంతో గ్రామ బాధ్యతలను నిర్వర్తించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది.మండలంలోని మిర్యాల, లింగంపల్లి గ్రామాలకు ఎంపీడీవో ఇందిరా,తాళ్లసింగారం,సోమ్లాతండా తహసీల్దార్ శ్రీనివాసరావు,ఎర్రపహాడ్, దిర్శనపల్లి ఎంపీఓ శశికళ, నూతనకల్ ఏవో మురళిబాబు, చిల్పకుంట్ల,యడవల్లి, ఏఈ గుండురావు, మాచినపల్లి, అలుగునూరు ఎంఈఓ రాములు నాయక్, కొత్త తండా డి టి శ్రీధర్ నాయక్ ,టీక్యా తండా మండల పశువైద్యాధికారి రవికుమార్,బిక్కుమల్ల ఏఈ లావణ్య, బక్క హెమ్లా తండా ఏఈ అశోక్,వెంకేపల్లి గ్రామానికి సూపరింటెండెంట్ రామకృష్ణ లు ప్రత్యేక అధికారులుగా నియమితులయ్యారు.

ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజన వసతి కల్పించాలి

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన వసతి కల్పించాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని వివిధ ప్రభుత్వ, ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన ఆ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రమావత్ లక్ష్మణ్, మండల అధ్యక్ష కార్యదర్శులు బుషరాజు రాము,దున్న రవి, ఈశ్రం అనిల్,ఓ. అనిల్, నారాయణదాసు మహేష్, అర్జున్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ కల్యాణ్‌నాయక్‌కు ఘనసన్మానం

నవతెలంగాణ-చింతపల్లి

బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన కళ్యాణ్ నాయక్‌ను పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా సన్మాని ంచారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల కేంద్రానికి చెందిన దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ లని జిల్లా ఉపాధ్యక్షుడు గాదరి జంగయ్య, పోలేపల్లి రాంనగర్ సర్పంచ్ కాసోజు బ్రహ్మాచారి, బిజెపి మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ సందుపట్ల లక్ష్మణ్ సాగర్, సందుపట్ల రాజేష్ సాగర్, నేనావత్ సుమన్ నాయక్, గోవిందరాజు, నాగిళ్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.



పట్టభద్రులు ఓటు నమోదు చేసుకునేలా చూడాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి త్వరలో జరగనున్న ఉప ఎన్నికల్లో నవంబర్ 1 2020 నాటికి డిగ్రీ పూర్తి చేసిన వారందరూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకునేలా కాంగ్రెస్ నాయకులందరూ కలిసి పని చేయాలని ఆ పార్టీ మండలఅధ్యక్షులు ఎలిసోజు నరేష్ అన్నారు. శుక్రవారం తిరుమలగిరి మండలకేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు నమోదు చేసుకున్న వారు సైతం తిరిగి ఆన్లైన్ ద్వారా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని కోరారు ఆఫ్‌లైన్‌లో నమోదు చేసుకునే వారు ఫారం 18 పూర్తి చేసి ఒక ఫొటోతో సంబంధించిన డిగ్రీ సర్టిఫికెట్ జిరాక్స్ ,సాధారణ ఓటుహక్కు జిరాక్స్‌ను జతపరిచి తహసీల్దార్ కార్యాలయంలో ఇవ్వాలని తెలిపారు.ఓటు హక్కు కోసం ఈనెల 6వ తేదీ వరకు నమోదు చేసుకోవచ్చునిన్నారు.ఈ సమావేశంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమీలాల్,మాజీ వైస్ఎంపీపీ సుంకరి జనార్దన్, కాంగ్రెస్‌మండల నాయకులు కందుకూరి లక్ష్మయ్య, కౌన్సిలర్ బత్తులశ్రీను, రాపాక సోమేశ్, కేతిరెడ్డి సతీష్‌రెడ్డి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కుర్ర శ్రీను, తొండ గ్రామ శాఖ అధ్యక్షులు నాగరాజు,మాసంపల్లి మోహన్,గడ్డి దిలీప్, సోమ్లా నాయక్, మహేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.





చీదేళ్ళ జీపీ ప్రత్యేకాధికారిగా ఎంపీడీఓ శ్రీనివాస్

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలంలోని పెద్ద గ్రామపంచాయతీ చీదేళ్ళ గ్రామ ప్రత్యేక అధికారిగా నియమితులైన ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్‌కు పంచాయతీ కార్యదర్శి సంజయ్ కుమార్ స్వాగతం పలికి బోకేను అందచేశారు. ఈ సంద్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ వేసవి కాలం సమీపిస్తుండడంతో నీటి సమస్యలు తలెత్తకుండా ప్రభు త్వం ఒక్కో నియోజకవర్గానికి రూ.10 కోట్ల నిధులు కేటాయిం చిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జూలకంటి వెంకటరెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎడ్ల వెంకటరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బిజిగ గోపి, పందుల నాగరాజుగౌడ్, ఎంఎల్ హెచ్‌పీ ప్రియాంక, ఆశాలు నీలావతి, రాణి, నాగమణి, వనజ అంగన్వాడీలు ఉమా, లక్ష్మీ,శ్రీనివాస్, మహేష్, సైదులు పాల్గొన్నారు.



టీఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షునిగా వినోద్

నవతెలంగాణ-పెన్‌పహాడ్

టీఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులుగా ఒగ్గు వినోద్‌ను నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లేటి లక్ష్మణ్ తెలిపారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం అనంతరం వినోద్‌కు ఆయన ఎన్నికపత్రం అందజేశారు.అనంతరం పెన్ పహాడ్ గ్రామ శాఖ అధ్యక్షులుగా ప్రసాద్, ఉపాధ్యక్షులుగా రఘు, ప్రధాన కార్యదర్శిగా నాగరాజు, కార్యదర్శిగా రాజు, సహాయ కార్యదర్శిగా రాజులను నియమిస్తున్నట్టు తెలిపారు.ఈ సందర్భంగా ఒగ్గు వినోద్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు పాపన్న నాయకత్వంలో ఏబీసీడీ వర్గీకరణ సాధించేవరకు పోరాడుతామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకు రాజకీయ, నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఒగ్గు గోపి, గుడెపూరి ఉపేంద్ర, జానీ, సుమంత్, అజయ్, వెంకన్న, దుర్గయ్య, భిక్షమయ్య, తదితరులు పాల్గొన్నారు.

4న వర్ధెల్లి రాములు సంస్మరణ సభ

నవతెలంగాణ-తుంగతుర్తి

మండలపరిధిలోని కరివిరాల కొత్తగూడెం గ్రామంలో ఈనెల 4న సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వర్ధెల్లి రాములు సంస్మరణసభ నిర్వహించనున్నట్టు ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బుర్ర శ్రీనివాస్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు.సంస్మరణ సభకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు,మాజీ ఎమ్మెల్యే జూలకంటిరంగారెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. జిల్లాలోని పార్టీ కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో శంకర్‌రెడ్డి, విజయమ్మ పాల్గొన్నారు.

మండలానికి స్పెషల్ ఆఫీసర్ల నియామకం

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

గ్రామ పంచాయతీలలో సర్పంచుల పదవికాలం జనవరి 31 నాటికి ముగియడంతో వారి స్థానాల్లో గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించారు. గురువారం నుండి ఆత్మకూరుఎస్ మండలంలో ప్రత్యేక అధికారులను కేటాయించారు. మొత్తం 30 గ్రామ పంచాయతీలకు 14 మంది ప్రత్యేక అధికారులకు బాధ్యతలు అప్పగించారు.నెమ్మికల్,గట్టికల్, పీపానాయక్‌తండాకు ఎంపీడీఓ మల్సూర్‌నాయక్, ఆత్మకూర్,బోరింగ్ తండాలకు తహసీల్దార్ కృష్ణయ్య, తుమ్మలపెన్‌పహాడ్ బోట్యతండాలకు ఎంపీఓ సంజీవయ్య, పాత సూర్యాపేట, దుబ్బతండాలకు వ్యవసాయ అధికారి దివ్య, కందగట్ల,మంగళ్‌తండాకు ఎంఈఓ ధారాసింగ్, బొప్పారం, ఏపూర్‌తండాలకు డిప్యూటీ తహసీల్దార్ పుష్ప, ఏపూరు, కాచిగూడతండాకు పంచాయతీరాజ్ ఏఈ బాబురావు, పాతర్లపాడు .కొత్తతండాకు వెటర్నరీ అధికారి వేణుగోపాల్,కోటపాడు, శెట్టిగూడెం, అస్లతండాలకు వెటర్నరీ అధికారి వెంకన్న, రామన్నగూడెం ,రామోజీతండాకు ఇరిగేషన్ డీఈ నగేష్,ముక్కుడుదేవులపల్లి,ఇస్తలాపురం గ్రామాలకు ఇరిగేషన్ ఏఈ రామారావు, మక్తా కొత్తగూడెం మిద్దనలపల్లి గ్రామాలకు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రవికుమార్, దాచారం, నసీంపేట గ్రామాలకు సీహెచ్ఓ వెంకటేశ్వర్లు, ఏనుబాముల ,కోటినాయక్‌తండాలకు ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ దయాకర్‌రెడ్డి ని నియమిస్తూ జిల్లా పంచాయతీ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది.

బాధ్యతలు చేపట్టిన అధికారులు

మండలవ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో నేటి నుంచి అధికారుల పాలన ప్రారంభమైంది.ఈ సందర్భంగా. ఆయా గ్రామపంచాయతీలో అధికారులు శుక్రవారం బాధ్యత స్వీకరించారు.గత ఎన్నికల్లో గెలిచిన సర్పంచుల పదవికాలం నిన్నటితో ముగియడంతో షెడ్యూల్ ప్రకారం గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారుల పాలనకు శ్రీకారం చుట్టింది .అందులో భాగంగా నేటి నుంచి మళ్లీ గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగే వరకు ప్రత్యేక అధికారుల పాలన కొనసాగనున్నది.

సమగ్ర యువజన విధానాన్ని ప్రకటించాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

తెలంగాణలో నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వం సమగ్ర యువజన విధానాన్ని ప్రకటించాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను కోరారు.నేరేడుచర్ల మండలకేంద్రంలో ఏఐవైఎఫ్ నూతన సంవత్సర కాలమానిని విడుదల చేసి మాట్లాడారు.ఈకార్యక్రమంలో బి.పావని, పి.కావేరి, ఏ.కీర్తన, వై.సాయి, ఎస్‌కె.జానిపాషా,బి.అనిల్, ఎస్.వేణు, టి.నరేష్, సాయికుమార్, పవన్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నూతనకల్

మండలపరిధిలోని వెంకేపల్లి గ్రామానికి చెందిన దూదిగాం లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి మృతి చెందాడు. కుటుంబసభ్యులకు శుక్రవారం భగత్ యూత్ ఆధ్వర్యంలో ఆర్థికసాయంగా రూ.6500 అందజేశారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పవన్‌రెడ్డి, విజయ్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, సతీష్,సదానందాచారి, వెంకటేష్,మహేష్,కృష్ణ, సందీప్ పాల్గొన్నారు.



వృథాగా మిషన్‌భగీరథ నీళ్లు

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

మండలంలోని ఘనపురం కాల్వ వద్ద గల మిషన్‌భగీరథ నీటి సరఫరా కేంద్రం నుండి నాంపల్లి మండలంలోని బాట్లపల్లి నీటిశుద్ధి కేంద్రానికి వేసిన పైప్ లైన్ గుడిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని వాగులో నిర్మించిన వాల్వ్ చేడిపోవడంతో కొన్ని రోజులుగా నీరు వృథాగా పోతున్నాయి. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకొచ్చినా స్పందించడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై .సంబంధిత అధికారిని వివరణ కోరగా గుర్తుతెలియని వ్యక్తులు వాల్వ్ ను పగలకొట్టారని ,త్వరలోనే బాగు చేయిస్తామన్నారు.రెండు,మూడు రోజులు నీటి సరపరాకు అంతరాయం కల్గుతుందన్నారు.లీకైన నీరు పౌంటెన్ ను తలపిస్తూ,ఎండలో ఇంద్రధనస్సు ఏర్పడి చూపరులను ఆకర్షిస్తుంది.



బుర్రి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నల్గొండటౌన్

మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి జన్మదినం వేడుకలను శుక్రవారం జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 32, 33, రాజీ హిల్స్ కాలనీ అధ్యక్షులు ఐతరాజు సైదులు గౌడ్ ఆధ్వర్యంలో కాలనీవాసులు శ్రీనివాస్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు చిక్కుల అంజయ్య, అలుగుబెల్లి కిరణ్, సుదర్శన్, శ్రీను, కేశంకరాచారి, శ్యామ్, ప్రసాద్, సైదులు, విద్యాసాగర్, ఏ శ్రీనివాస్, సురేష్, నరసింహ చారి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-నల్గొండ టౌన్

జిల్లాలోని ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీఎస్ పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఉమాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం డీఈఓ కార్యాలయంలో జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి క్యాలెండర్ ఆవిష్కరించి మాట్లాడారు. డీఈవో బిక్షపతి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చిలుముల బాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కొడిదల శంకర్,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆధిమళ్ల మణిరాజు,సి.యచ్ కళింగాచారి, వైస్ ప్రెసిడెంట్ కర్ర రాఘవ రెడ్డి , జాయింట్ సెక్రటరీ సైది రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శశిధర్ రెడ్డి , వెంకటరెడ్డి చండూరు మండల అధ్యక్షులు ధనయ్య,శ్రీనివాస చారీ తదితరులు పాల్గొన్నారు.

'లక్ష్మీ నరసింహ స్వామి ప్రమాద బీమాకు అపూర్వ స్పందన'

నవతెలంగాణ-చండూరు

మాజీ పార్లమెంట్ సభ్యులు,బీజేపీ నాయకులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ గిగా ఫౌండేషన్ లక్ష్మీ నరసింహ స్వామి ఐదు లక్షల ప్రమాద బీమాకు ప్రజల నుండి అపూర్వస్పందన వస్తుందని బీజేపీ పట్టణ అధ్యక్షుడు పందులసత్యం గౌడ్ తెలిపారు. శుక్రవారం మున్సిపాలిటీలోని ఒకటో వార్డులో అర్హులైన వారి నుండి150 రూపాయలు చెల్లించి5 లక్షల బీమా బాండును వారికి అందజేశారు. ఈ సందర్భంగా పందుల సత్యం మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు నరసన్న బీమాను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లెట్ల పెద్ద పాండు, దోటి నవీన్, దొంతరగోని అంజనేయులు, కట్ట వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బెల్టు షాపు నిర్వహిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని దేవత్‌పల్లి గ్రామంలో బొడ్డు విశ్వనాథం అనే వ్యక్తి అక్రమంగా బెల్ట్ షాపు నిర్వహిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం ప్రకారం దాడిచేసి 7 లీటర్ల స్వదేశీ మద్యాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి ఒక సంవత్సరం పాటు బైండోవర్ చేయడం జరిగిందని నాంపల్లి సబ్ ఇన్స్పెక్టర్ బి.లచ్చిరెడ్డి తెలియజేశారు. బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు.

మహిళా కోలాట బృందానికి చీరలు పంపిణీ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ పట్టణంలోని 11వ వార్డు అర్బన్ కాలనీలో కోలాటం నేర్చుకుంటున్న విగ్నేశ్వర మహిళా కోలాట బృందానికి గురువారం రాత్రి సీపీఐ(ఎం) జిల్లా నాయకులు దండంపల్లి సరోజ సత్తయ్యలు చీరలు పంపిణీ చేశారు. చీరలు పంపిణీ చేసినందుకు విగ్నేశ్వర మహిళా కోలాట బృందం టీం లీడర్లు వడ్డే ధనమ్మ, గుండె కవిత లు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ శాఖ కార్యదర్శి పనస చంద్రయ్య, వడ్డే రాంరెడ్డి పాల్గొన్నారు.

ప్రతిభ కళాశాలలో ప్రవేశానికి రేపు పరీక్ష

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

తెలంగాణ సాంఘిక సంక్షేమ ప్రతిభ (సీఓఈ) కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం అడ్మిషన్ కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఆదివారం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం1:00 వరకు పరీక్ష నిర్వహించబడుతుందని ఆర్‌సిఓ అరుణకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకొని హాల్ టికెట్లో చూపించిన ఆయా పరీక్షా కేంద్రాలకు గంట ముందు చేరుకోవాలని తెలిపారు. 10 గంటల తర్వాత క పరీక్షకు అనుమతించబడదని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం హాల్ టికెట్ పై పరీక్షా కేంద్రం ప్రిన్సిపాల్ ఫోన్ నెంబర్ ఇవ్వడం జరిగిందని, ఆ నెంబర్ ను సంప్రదించి అడ్రసు ఇతర వివరాలు తెలుసుకోవాలని తెలిపారు.

ఉపాధి హామీ చట్టం ఆవిర్భావ సంబరాలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఉపాధి హామీ చట్టం ఆవిర్భవ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని బ్రాహ్మణ వెల్లంల, చౌడంపల్లి గ్రామ పంచాయతీల పరిధిలో శుక్రవారం ఎంపీడీవో జి యాదగిరి గౌడ్ కూలీలతో మిఠాయిలను పంపిణీ చేసి ఘనంగా జరుపుకున్నారు. . ఈ కార్యక్రమంలో ఏపీవో యాదయ్య ,టిఏ, ఎఫ్ఏ ,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నల్లగొండ పార్లమెంట్ ఎంపీ స్థానానికి కుందూరు రఘువీర్ దరఖాస్తు

నవతెలంగాణ-హాలియా

నల్లగొండ పార్లమెంట్ స్థానం నుండి ఎంపీ అభ్యర్థిత్వం కోసం ఈ రోజు కుందూరు రఘువీర్ తరపున గాంధీభవన్ లో అప్లికేషన్ ఫామ్ ను అందజేస్తున్న నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జయవీర్ సైదయ్యబాబు, గడ్డంపల్లి వినయ్ రెడ్డి పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-మర్రిగూడ

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నేడు ఉదయం 11 గంటలకు ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జే. వెంకటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.మండలంలోని ప్రజా ప్రతినిధులు,పలు శాఖల అధికారులు సకాలంలో హాజరు కావలసిందిగా కోరడం జరిగింది.

ఘనంగా గుత్తాసుఖేందర్ జన్మదినవేడుకలు

నవతెలంగాణ-నాగార్జునసాగర్


పెద్దవూర..

శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని ఆయన నివాసంలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి వాసుదేవుల సత్యనారాయణ రెడ్డి,నందికొండ పట్టణ ప్రధాన కార్యదర్శి భూషా రాజుల కృష్ణయ్య,కట్టే బోయిన చంద్రయ్య యాదవ్,ఊర శ్రీనివాస్,మాధవి, విజయ, వెంకట యాదవ్, హమ్మద్,నాగు నాయక్, సాగర్,సాయిరాంపాల్గొన్నారు.

చిట్యాల టౌన్ : శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కనకదుర్గాదేవి ఆలయంలో నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య , శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తనయుడు గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మెన్ గుత్తా అమిత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య ,బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లపు బుద్ధుడు, పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, నాయకులు మర్ల రామిరెడ్డి, రాచకొండ కృష్ణయ్య ,శీలా సత్యనారాయణ, కాచం కృష్ణయ్య ,కలకుంట్ల రవికుమార్, మెండే సైదులు, రంగా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

చండూరు : తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి చండూరు జెడ్పీటీసీ, మాజీ ఆప్కో డైరెక్టర్ కర్నాటి వెంకటేశం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించారు.

పెద్దవూర : తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీటీసీ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గుంటక వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షులు జటావత్ రవి నాయక్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గజ్జల లింగారెడ్డి, నాయకులు శివాజీ నాయక్, యూత్ అధ్యక్షులు మెండే సైదులు, రామలింగయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ కిషన్‌నాయక్, మండల నాయకులు శశిధర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు శ్రీనివాసచారి, బిక్షమాచారి దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

మండల పరిధిలోని రఘునాథపురం గ్రామంలో బత్తిని నర్సమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. వారి కుటుంబానికి బీఆర్ఎస్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్ కుమార్ గౌడ్ శుక్రవారం ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గొర్రెంకల శంకరయ్య, పిట్టల సాయిలు, బత్తిని బాలరాజు, బత్తిని సిద్ది రాములు, మిరల అంజయ్య పాల్గొన్నారు.

సహాయానికి మారుపేరు పగడాల ముత్తు

నవతెలంగాణ-మర్రిగూడ



ఆపద వస్తే నేనున్నానంటూ పేద వాళ్లకు అండగా ఉంటూ సహాయానికి మారుపేరుగా నిలుస్తున్నాడు. పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్‌గా పగడాల ముత్తు.శుక్రవారం మరోసారి తన ఉదారతను చాటుకున్నారు.మంచాల మండలం లోయపల్లి గ్రామానికి చెందిన అయితపాక రేణుక చిన్న తనంలోనే తల్లి తండ్రులను కోల్పోయింది.తోడ పుట్టిన వారు ఎవరూ లేకపోవటంతో,అమ్మమ్మ గ్రామం అయిన మర్రిగూడ మండలం వట్టిపల్లి లో పెరిగి పెద్దయ్యింది.వృద్ధాప్యంలో ఉన్న అమ్మమ్మ,తాత కూడ తనకు పెండ్లి చేసిన కొద్ది రోజులకే చనిపోయారు.గత నెల 17వ తేదీన రేణుక భర్త కూడా గుండెపోటుతో మృతి చెందారు.ప్రస్తుతం ఆమె 6 నెలల గర్భిణీ స్త్రీ.రెండు వారాల క్రితం కట్టుకున్న భర్త కూడా చనిపోయి నా అన్నవారు లేక రేణుక పరిస్థితి ప్రస్తుతం ఆగమ్యగోచరంగా మారింది.సహచరుల ద్వారా విషయం తెలుసుకున్న పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు శుక్రవారం రేణుక ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని ప్రస్తుతం వైద్య ఖర్చుల నిమిత్తం 10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.రేణుక కు ఏ ఆపద వచ్చిన పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ ఆసరగా నిలుస్తుందని భరోసా కల్పించారు.ముత్తు చేసిన సేవకు వట్టిపల్లి గ్రామస్తులతో పాటు,పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ చైర్మన్ మాద్గుల శిరీష్,కోశాధికారి పగడాల కళ్యాణ్, ఫౌండేషన్ మెంబర్ మొగిలి కిషన్,పందుల శ్రీను,బాబు, ఇరుగంటి అభిలాష్,తుప్పరి రఘు,తదితరులు ఉన్నారు.

డిండి మండలం స్పెషల్ ఆఫీసర్లు

నవతెలంగాణ-డిండి

డిండి మండలంలో 38 గ్రామపంచాయతీలను 15 క్లస్టర్లుగా ఏర్పాటు చేసి శుక్రవారం స్పెషల్ ఆఫీసర్లను నియమించారు. డిండి, గోనకల్ గ్రామాలకు స్పెషల్ ఆఫీసర్‌గా ఎంపీడీవో ఎస్ డి డానియల్ కల్యాతండ, జేత్యతండా, బొగ్గులదోన గ్రామాలకు వెటర్నరీ డాక్టర్ వెంకటేశ్వర్లు, రత్నతండా, వీరబోయినపల్లి, శక్రుతండాలకు సుభాష్ ఏఈ ఆర్ డబ్ల్యు ఎస్, బ్రాహ్మణపల్లి, వావిల్ కోల్, ఎర్రగుంటపల్లి గ్రామాలకు వేణు ఏఎస్ఓ, కందుకూర్, శాంతిగూడెం, నిజానగర్ గ్రామాలకు రేణుకరెడ్డి ఐసిడిఎస్ సూపర్వైజర్, సింగరాజు పల్లి, రామంతాపూర్, గదరాలతండా లకు సైదానాయక్ ఏఎస్ఓ సోషల్ వెల్ఫేర్, కొత్తతండా, హాజ్యతండ, క్రింది శేషాయకుంట గ్రామాలకు విజయ్ కుమార్ ఏఈ పిఆర్, ఎర్రారం, కామేపల్లి, జాల్ తండా గ్రామాలకు బి. రాధ ఏఈఈ ఇరిగేషన్, ప్రతాప్ నగర్, గోనబోయినపల్లి గ్రామాలకు మధుసూదన్ రావు డిఏఇ ఇరిగేషన్, తవకలాపూర్, నాగారదుబ్బతండా విజయ్ కుమార్ ఏఈ కరెంటు, చెరుకుపల్లి, పడమటితండా లకు వి.సన్నీఅబ్రహం టీ. గౌరారం, దేవత్ పల్లితండాలకు శ్యామ్ ఆర్ఐ రెవెన్యూ, బొల్లనపల్లి, దాక్యతండ గ్రామాలకు తిరుపతయ్య తహసీల్దార్, బురాన్ పూర్ తండ, కుందేల్ బాయితండా, పెద్దతండ గ్రామాలకు రమణ ఐసిడిఎస్ సూపర్వైజర్, దాసరినెమలిపూర్, ఖానాపూర్ గ్రామాలకు ఎండి ఫయాజ్ ఏఈఈ ఇరిగేషన్ లను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించారు.

పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం

పట్టభద్రులైన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దేశెట్టి చంద్రశేఖర్ అన్నారు. ఆయన శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఓటు నమోదుకు ఈ నెల 6 చివరి తేదీగా ప్రకటించిన దృష్ట్యా నూతన ఓటర్లతో పాటు గతంలో ఓటు వేసిన వాళ్ళు కూడా మళ్లీ నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నర్సిరెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రామిడి శ్రవణ్ ప్రసాద్ రెడ్డి, నాయకులు బుంగపట్ల గోపికృష్ణ, అలీమ్,జెమిల్, ఉపేందర్,శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని కమ్మగూడ గ్రామానికి చెందిన మర్రిగూడ మాజీ జెడ్పీటీసీ రెడ్డిమాసు జాత్యమ్మ ప్రేమ్‌కుమార్‌ల కుమారుడు కార్తీక్ వివాహానికి శుక్రవారం మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఈదుల బిక్షంరెడ్డి, మాజీ సర్పంచ్ మెండు నరసింహారెడ్డి, అనంత రెడ్డి, బూడిద సురేష్, ఆకుల రఘుమయ్య, బుర్ర శేఖర్, కోన్ రెడ్డి గిరి, ఐస్కిల్ల మహేందర్, అడ్వకేట్ ఆకుల వెంకట్రామ్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ పాలకవర్గానికి ఘన సన్మానం

నవతెలంగాణ-రాజపేట

పదవీకాలం పూర్తి చేసుకున్న పంచాయతీ పాలకవర్గానికి రాజపేట గ్రామపంచాయతీ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్యదర్శి రేకులపల్లి భాస్కర్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. సర్పంచి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, కో ఆప్షన్ సభ్యులను సన్మానించారు. ప్రత్యేక అధికారి దినకర్, సర్పంచి ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, ఉపసర్పంచ్ బెజగం రాజేశ్వర్ గుప్తా, ఎంపీటీసీ దాచేపల్లి రాజు, కో ఆప్షన్ సభ్యులు బల్ల దామోదర్, వార్డు సభ్యులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బూరుగు మహేందర్ రెడ్డి, మాధవి, మంచాల భద్రయ్య, సట్టు తిరుమలేశ, ఊట్కూరి అశోక్ గౌడ్, సందిల భాస్కర్, గౌటె లక్ష్మణ్, దాచేపల్లి శ్రీనివాసులు, నమిల కేదారి, రేగు సిద్దులు, కాలే సుమలత, బెడిద వీరేశం, కుమ్మరి లక్ష్మణ్, పులంగారి సిద్దయ్య, చెల్మిడి వెంకటేష్, గాండ్ల నర్సింగరావు, జెన్నె సిద్దులు, కాకళ్ల ఉపేందర్, ఐరేని నవీన్ కుమార్, నంగునూరు రాజు, ఇమ్మడి నర్సింలు, బుడమ సత్యనారాయణ, గంగిశెట్టి రాజు, బెజుగం చంద్రశేఖర్, పెద్ది సంతోష్ కుమార్, ఉప్పల రమేష్, మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు అన్ని పార్టీల పెద్దలు యువకులు, మహిళలు అంగన్ వాడి టీచర్లు తదితరులున్నారు.